14.10.61

ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 74003

ఉదయం ★ ★

Regd: A-394

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

110185

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాజుయల్ 99 అం. వరకు		
కంబాళ్లు	కాలం అం. 18	4-00
	(100 అం. 12 నెలలు	3-00
కంపెనీలు, టెండరు, కోరు నోటీసులు		6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు		4-00

సంపుటి: 2 సంచిక: 13 ★ సికిందరాబాద్, 14-10-1961 శనివారం ★ 4 పేజీలు: 7 నయాపైసలు

మతం పేరిట కల్లోలాలను రెచ్చగొట్టే సంస్థలవల్ల మోసపోరాదు

దేశ ప్రజలకు ప్రధాని నెహ్రూ హెచ్చరిక

సంకుచిత భావాలను వీడి జాతీయైక్యతను కాపాడటం అవసరమని ఉద్బోధ

అలహాబాదు, అక్టోబరు 13

ఉత్తర ప్రదేశ్‌లో ఇటీవల జరిగిన మతకలహాలను విమర్శిస్తూ మతంపేరిట అటువంటి కలహాలను రెచ్చగొట్టే మత సంస్థల ప్రచారాలను నమ్మి తప్పుడు తోవలు పట్టకండి అని పౌజలను శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

ఇక్కడ 18 మైళ్ల దూరంలోవున్న ఉల్దా గ్రామంలో ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ అటువంటి సంఘటనలు లజ్జాకరమైనవనీ భారత దేశానికి అపకీర్తిని తెచ్చి పెట్టాయనీ అన్నారు.

ఈ గూండాచర్యలలో, ఈ కలహాలలో ప్రజలు పాల్గొనక వెళ్ళిపోదరకుండా పండగం తనకంతో ఆనందాన్ని కలించింది అని ఆయన అన్నారు. చదువులు మాని విద్యార్థులు ఈ కలహాలలో పాల్గొనడం తనకెంతో విచారాన్ని కలించింది అని అన్నారు అటువంటి గూండాచర్యలలో పాల్గొంటే విద్యాభ్యాసం పలన ఒరిగే ప్రయోజనం ఏమిటి అని ప్రశ్నించారు.

మనదేశం ఇంకా వెనుకబడివున్నదనడానికి ఈ సంఘటనలు కార్యాలు అన్ని అన్నారు.

రాకీయాలలోకి మతాన్ని ప్రవేశపెట్టి మత పక్షాలు రాజకీయ రంగాన్ని కలుషితం చేసి వేస్తున్నాయని విమర్శించారు. ఇలా చేస్తే కొనసాగితే దేశం సర్వనాశనమైపోతుందన్నారు.

ఆశోకుని కాలం నాటి నుంచీ అన్ని మతాల పట్ల సహనం ప్రేమ కనబర్చడమే భారత దేశ సంప్రదాయం అంతేకాని మతం పేరిట గొంతుకలు కోయడం మన సంప్రదాయ మెన్నటికీ కాదు అన్నారు.

ఐక్యత అవసరం

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా ప్రసంగించారు. పరిసంపదలను సంతరించి పెటడానికి మనం ఉద్దేశించిన పథకాలు ప్రాజక్టులు అన్నీ కూడా దేశంలో ఐక్యత లేకపోతే విఫలమై పోతాయి.

కులం మతం. భాష అభిమానాలు గతంలో భారత దేశాన్ని పట్టి పీడించిన చెడు అంశాలు. గతంలోని

(మిగతా 3 వ పేజీలో)

ఇండియా వాదాన్ని బలపరచే అంశాలు

చైనా నేపాల్ ఒడంబడికలో ఉన్నట్టు అధికారుల వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 13

పెకింగ్‌లోను, ఖాట్మాండూలోను నేడు ప్రకటించిన చైనా, నేపాల్ సరిహద్దు ఒడంబడిక పట్ల ఇక్కడి అధికార వర్గాలు సంతృప్తిని ప్రకటించినవి

ఆ ఒడంబడిక చైనా, నేపాల్ దేశాలమధ్య వివాదాన్ని పరిష్కరించటమే కాక చైనాతో భారత సరిహద్దు సాంప్రదాయ రీత్యానైతేనేమి అలాగ రీత్యానైతేనేమి సందేహానికి అస్కారం లేని ఒడంగాని ర్జయించబడి ఉన్నదని హిమాలయా పర్వత శ్రేణి ప్రాంతమంతటా కూడా కూడా అదినిటివాలు మాత్రాన్ని ఆధారంగా చేసుకొని నిరయించ బడినదన్న భారత ప్రభుత్వవాదాన్ని గట్టిగా సమర్థిస్తున్నది.

ఒడంబడిక వివరాలను అధికారులు ఇంకా వెల్లడించలేదు. అందువల అధికారికంగా దీనిపై వ్యాఖ్యానం ఏమీ జరగలేదు. అయితే ఒడంబడిక పాఠం భారత ప్రభుత్వవాదాన్ని బలపరుస్తున్నదిగా ఉన్నట్టుతోస్తున్నది. చెవాలో తమ రాయబారాల వివరాలను నేపాల్ ఎప్పటికప్పుడు సంపూర్ణంగా భారత దేశానికి తెలియ పరుస్తూనే ఉన్నట్టు భావిస్తున్నారు.

నేడే (శ్రీ)ఆబిడ్ అలీ నగరానికి రాక

హైదరాబాద్ అక్టోబరు 18

కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ ఆబిడ్‌అలీ రైలులో బెంగుళూర్ నుంచి రేపు నగరానికి వస్తారు అక్టోబర్ 16 నాడు ఆయన బొంబాయి వెడతారు

నాందేడు వద్ద గోదావరి నీటి మట్టం తగ్గుదల

నాందేడ్ అక్టోబర్ 13

నాందేడ్ వద్ద గోదావరి నీటి మట్టం నేడు ఒక అడుగు తగ్గినది.

ప్రధాని విదేశ పర్యటన కార్యక్రమం

మెక్సికో పర్యటన

న్యూఢిల్లీ అక్టోబరు 13

నవంబర్‌లో శ్రీ నెహ్రూ అమెరికా పర్యటనకు వెళినప్పుడు అదేశంలో పదిరోజులు ఉంటారు

నవంబర్ పద్నాలుగవ తేదీ తెలవారుజామున ఆయన బొంబాయినుంచి బయలేరి అదేరోజు లండన్ చేరుకుంటారు. సాయంకాలం బ్రిటిష్ ప్రధాని తమ గౌరవార్థం ఏర్పాటు చేసే విందులో ఆయనతో చర్చలు జరుపుతారు.

ఇంగండ్‌లో గడిపే కాలాన్ని ప్రధాని తగించుకొన్నారు నవంబర్ 8 వ తేదీన లండన్ నుంచి బయల్దేరి అదేరోజున ఆయన న్యూయార్క్ చేరుతారు.

తమ 10 రోజుల పర్యటనలో ప్రధాని వాషింగ్‌టన్, లాస్‌ఏంజల్స్ వెళ్తారు

మెక్సికో పర్యటన

నవంబరు 14 వ తేదీనాడు ప్రధాని మూడురోజులు పర్యటనపై మెక్సికో వెడతారు. మెక్సికోనుంచి నవంబర్ 17 వ తేదీన బయలేరి రెండురోజుల తర్వాత ఆయన న్యూఢిల్లీ చేరుకోగలరు.

ఈ పర్యటనలో విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎం. జె దేశాయ్ శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధాని వెంట వుంటారు.

అంతరిక్షంలో అణ్వస్త్ర పరీక్షలు

రష్యాకు అమెరికా హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 18

రష్యాకునక అంతరిక్షంలో అణ్వస్త్రాల పరీక్షలను నిలిపివేయకపోతే అమెరికాకూడా యీ పరీక్షలను కొనసాగించ వలసి వస్తుందని, అమెరికా ప్రతినిధి నాయకుడు శ్రీ ఆర్థర్‌డీన్ సమితి రాజకీయ సంఘంలో హెచ్చరించారు.

అణ్వస్త్ర పరీక్షలను నిషేధించాలనే ఆంగ్లో-అమెరికన్ తీర్మానాన్ని ముందుగా చర్చించాలని అమెరికా వాదిస్తూ, పైహెచ్చరిక చేసింది.

నిరాయుధీకరణసమస్యనుముందు చర్చించాలని రష్యావాదన.

భూమ్యాకాశ సముద్రాలలో అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయటానికి రష్యాతో ఒప్పందంకు దుర్ముఖోవటానికి అమెరికా తనసంసిద్ధతను కనబరచింది.

గండ్రాయి నుంచి ఇనపరాయి ఎగుమతి

జనవరి నుంచి ప్రారంభించడానికి నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 13

కృష్ణాజిలాలోని గండ్రాయి నుంచి ఇనపరాయి ఎగుమతిని జనవరి నుంచి ఆరంభించడానికి ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి సంస్థ, ప్రభుత్వ వ్యాపారసంస్థల మధ్య ఒప్పందం కుదిరింది.

ప్రభుత్వ వ్యాపార సంస్థ అధ్యక్షుడు శ్రీ హనాలి నిన్న ఇక్కడ ఉండి రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ అధికారులతో సంప్రదించారు.

దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే ప్రకటించగలమని ఖనిజ అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. యం. నాయక్ నేడు విలేకరులతో అన్నారు.

బందరు, కాకినాడ రేవుల నుంచి ఇనపరాయి ఎగుమతి జరుగుతుంది.

రాష్ట్రంలోని కొన్ని గనుల ప్రాంతాలను యీ సంస్థ కోసం కేటాయించారని మిగిలిన ప్రాంతాలను వృద్ధి తగ్గలలోని వారికి అదేకిస్తామని అన్నారు.

సింహళ బౌద్ధ భిక్షువు గౌరవార్థం నేడు సభ

హైదరాబాద్ అక్టోబర్ 13

సింహళ బౌద్ధభిక్షువు పోబిదాత్రు స్వాగతం చెప్పటానికి సికిందరాబాద్ గాయిస్ బజార్ ధర్మశాలలో లాలాగూడ బుద్ధ మందిరం ఆధ్వర్యంలో నేడు (14 వ తేదీ) సాయంకాలం 6 గంటలకు జరగనున్న బహిరంగ సభకు మేయర్ శ్రీ రామమూర్తి నాయుడు అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు పులవర్తి శ్రీనివాసాచారి దివాకర్ల వెంకటావధాని ప్రభృతులు ప్రసంగిస్తారు.



నేడే బొంబాయిలో ప్రవేశపెట్టనున్న తొలి భారతీయ ఎలక్ట్రిక్ రైలింజను, అది కలకత్తాలోని చిత్తరంజన్ రైలింజన్ కర్మాగారంలో తయారైంది.

జీవితభీమా పాలసీదారులకు బోనస్

కార్పొరేషన్-ప్రకటన

బొంబాయి, అక్టోబర్ 13

భారత జీవిత భీమా కార్పొరేషన్ తమ పాలసీదారులకు 1957, 1959 వాల్యుయేషనపై నేడు బోనను ప్రకటించినది.

పూర్తి జీవిత కాలపు పాలసీలపై ప్రతి వెయ్యి రూపాయలకు యేడాదికి 16 రూపాయలు, ఎండోమెంట్ పాలసీలపైన ప్రతి వెయ్యి రూపాయలకు యేడాదికి 12 రూపాయల 80 నయాపైసలు రేటున బోనను లభిస్తుంది

ఈ బోనస్ రేటు అవాల్యుయేషన్ తేదీనాడు అమలులో ఉన్న పిక్ ప్రొఫిట్ పాలసీలకుకూడా వర్తిస్తుంది

మొదటి వాల్యుయేషన్ నాటికి 56 83 లక్షల పాలసీలు ఉన్నాయి ఈ పాలసీల ద్వారా భీమా వేసిన మొత్తం బోనసులతో సహా రు 1472 81 కోట్లు అ వాల్యుయేషన్‌లో రు. 80 24 కోట్ల లాభం తేలినది దీనిలోనుంచి 1.45 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చారు. రు. 1 28 కోట్లు శాశ్వతలిక బోనసుగా లోగడి పాలసీలదారుకు ఇచ్చారు.

1959 సంవత్సరపు (రెండవ) వాల్యుయేషన్ నాటికి 69 29 లక్షల పాలసీలు అమలులో ఉన్నాయి వీటి భీమా మొత్తం రు 1997 15 కోట్లు ఆదాయపు ఈ రెండేళ్ల వాల్యుయేషన్ కాలానికి మొత్తం లాభం ఆదాయపు పన్ను చెలించటానికి కాంత మొత్తం తీసి పెటుకోగా, పాత వాల్యుయేషన్ నాటి లెక్కలనుంచి పై సంవత్సరానికి వచ్చిన రు 18 70 లక్షల మొత్తంతో కలిసి 2608 కోట్లు.

బహుభాషా కోవిదులైన బాలలు

హైదరాబాద్, అక్టోబరు 18

కేంద్ర ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప పిలలు ఆరు భాషలు మాట్లాడగలరు. అబ్బాయి వారుగేళ్ళ పిల్లవాడు కూడా కన్నడం తెలుగు, హిందీ ఇంగ్లీషు పంజాబీ తమిళం భాషలు మాట్లాడగలడు భాషా అల్ప సంఖ్యాక వర్గాల మధ్య ఐక్యత వర్ధిల్లాలంటే పిల్లలు భాషలను సులభంగానే నేర్చుకోగలరని శ్రీ కృష్ణప్ప నృపతుంగ హైస్కూల్ పాలకవర్గం వారు చేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ అన్నారు

దేశంలో తయారైన తొలి ఎలెక్ట్రిక్ రైలింజను

నేడే ప్రారంభోత్సవం

చిత్తరంజన్, అక్టోబర్ 18

రేపు శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తున్న ఎలెక్ట్రిక్ రైలింజన్‌ను చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్ పంపిన పిల్లంది వారి ఇంచుమించు పూర్తిగా తయారు చేశాయనీ పంపిణీ మేనేజర్ శ్రీ ఆర్. కృష్ణస్వామి పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. రైలింజన్ నిర్మాణంలో వాడిన మెకానికల్ భాగాలలో అధికం, చిత్తరంజన్ సంస్థలోనే ఉత్పత్తి అయ్యాయనీ ఎలెక్ట్రికల్ పరికరాలను మాత్రం బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకున్నారనీ ఆయన వెల్లడించారు. లోకోమోటివ్‌లో మొత్తం 89 వేల విడిభాగాలున్నాయన్నారు

నెహ్రూ కార్యక్రమం

పనగర్ నుంచి ప్రత్యేక రైలులో వస్తూన్న శ్రీ నెహ్రూ ఇక్కడకు రేపు మధ్యాహ్నం వస్తారు ఒక రోజుపాటు ఇక్కడ వుంటారు శ్రీ నెహ్రూ వెంట పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి డాక్టర్ బి సి రాయ్ రైల్వేల మంత్రి శ్రీ జగజీవన్‌రాంలు వస్తారు

జర్మనీ సమస్య పరిష్కారానికి రష్యా పంచసూత్ర పథకం

నాటో, వార్సాకూటమి రాజ్యాలు నిర్మూద్ధ ఒడంబడిక కుదుర్చుకోవాలని ప్రతిపాదన

మాస్కో, అక్టోబర్ 13

జర్మనీ సమస్య, మధ్య యూరప్ సమస్యల పరిష్కారానికి సోవియట్ ప్రధానిక్రుశ్చేవ్ నిన్న ఐదు సూత్రాల పథకాన్ని సూచించారు

బ్రిటిష్ లేబర్‌పార్టీకి చెందిన మాజీమంత్రి ఎడ్వర్డ్ మిల్స్‌తో మరో 58 మంది బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు గత మాసాంతంలో వ్రాసిన లేఖకు జవాబుగా యీ పంచ సూత్ర పథకాన్ని క్రుశ్చేవ్ సూచించారు.

క్రుశ్చేవ్ సూచించిన ఈ పంచ సూత్ర పథకాన్ని టాస్ వార్తా సంస్థ కిందివిధంగా వివరించింది అని:

(1) పశ్చిమజర్మనీకు పరోక్షంగా గుర్తింపునిచ్చిన 'పదవ' ఏర్పాటు

(2) జర్మనీతోను పరిపాదుగా (జర్మనీ - పోలండ్‌లమధ్య) ఓడర్, నీసీరేఖను గుర్తించాలి

(3) తూర్పుజర్మనీ పశ్చిమజర్మనీ సరిహద్దులను గురించి రెండు ప్రభుత్వాలు ఐక్యరాజ్య సమితిలో ప్రాతినిధ్యం యివ్వాలి

(4) తూర్పు, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలకు అణ్వాయుధాలు అందజేయటంపై నిషేధం

(5) మధ్య యూరప్‌లో అటాంటిక్ కూటమి వార్సా కూటమి రాజ్యాలమధ్య నిర్మూద్ధ ఒడంబడిక జరగాలి

బ్రిటిష్ పార్లమెంటు సభ్యుల క్రుశ్చేవ్‌కు వ్రాసినట్టే అమెరికా అధ్యక్షునికి కూడా లేఖ వ్రాశారు అలేఖలో ప్రపంచ ఉద్రిక్తత తగించేందుకు వారిరువురు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు

న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్

న్యూయార్క్ అక్టోబర్ 13

ప్రారంభ ధర	84.81
ముగింపు ధర	84 77

కాంగోలో విదేశ వ్యాపారసంస్థల జాతీయకరణ సంభవం

లియోపాల్డ్‌విల్, అక్టోబర్ 14

కాంగో కేంద్ర ప్రభుత్వం అనేక విదేశ వ్యాపార సంస్థలను ప్రత్యేకించి పోంబే ప్రభుత్వాన్ని బలపరుస్తున్న దేశాల వాణిజ్య సంస్థలను జాతీయం చేయాలని యోచిస్తున్నటు అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసినది.

ఈ విషయంపై త్వరలోనే ఒక అధికార ప్రకటన వెలువడ వచ్చు

పోంబేకు సహాయం ఇస్తున్నా దేశాలకు వ్యతిరేకంగా కాంగో ప్రభుత్వం అనేక పరిశీలనా చర్యలను తలపెట్టినది

ఐక్యరాజ్య సమితి తోడ్పాటుతో యుద్ధ విరమణ ఒడంబడికను ఉల్లంఘించటానికి నిబంధనలు, రేపో (శని వారం) చర్చలు ప్రారంభించగలవని పోంబే నేడు అన్నారు

ఈ విషయంపై పోంబే కటాంగాలోని సమితి అధికారి ఖియారి గత మూడు వారాలుగా చర్చలు జరుపుతున్నారు

"అనేక అంశాలపై సూత్రప్రాయంగా మా మధ్య ఒప్పందం కుదిరినది అధికార వర్గాలను నేను ఈ రాత్రి కాని రేపు ఉదయం కాని ప్రారంభిస్తాను" అన్నాడు పోంబే.

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయ సమస్య:

ప్రతిష్టంభన నివారణకు నాయకుల ప్రయత్నం

ఓటింగ్ జరగరాదని వడపోత సంఘం పట్టుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో ఏర్పడ్డ ప్రతిష్టంభనను తొలగించి అందరికీ అంగీకారయోగ్యమైన అభ్యర్థుల జాబితాను రూపొందింపజేయటానికి ఉన్నత శ్రేణికి చెందిన పి. సి. సి. నాయకులు నేడు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అయితే వారి ప్రయత్నాలు ఇంకా ఫలించలేదని తెలుస్తున్నది.

ఎ ఐ సి సి పరిశీలకుడు శ్రీ ఎం. వి. కృష్ణప్ప ఛైర్మన్ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశంలో పాల్గొనటానికిగాను నేడు బెంగుళూర్ వెళ్లినందుకు, ప్రదేశ్ ఎన్నికల సంఘ సమావేశం వాయిదా పడటంతో స్థానిక కాంగ్రెస్ నాయకులకు తమతో తాము సంప్రదింపులు జరుపుకోటానికి అవకాశం చిక్కినది శ్రీ కృష్ణప్ప రేపు తిరిగి వస్తాడు రేపు హైదరాబాదులో ఎన్నికల సంఘం తిరిగి సమావేశం జరుపుతుంది

వడపోత సంఘం పట్టుదల

శ్రీ బ్రహ్మానందరెడ్డి వడపోత సంఘంలోని ఇతర ఇద్దరు సభ్యులు కూడా ఏకియోజకవర్గం విషయంలోను ఓటింగ్ జరగరాదని జాబితా సంతతిని ఏకగ్రీవంగా అమోదించాలని పిటుదల పట్టటంతో రాజీ అవకాశాలు మరింత సన్నగిల్లినట్టు చెబుతున్నారు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కోర్కెలను తీర్చి తమ జాబితాలో స్వల్ప మార్పులు చేయటం ద్వారా ఆ జాబితాను ముఖ్యమంత్రి మెదక్షను సంపాదించటానికి తీవ్ర ప్రయత్నం వడపోత సంఘం తిరస్కరణ ఇంకా ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి అయితే శ్రీ సంజీవయ్య మాత్రం

మిగతా 3 వ పేజీలో

కార్యదర్శిత్రయ ప్రతిపాదనకు రష్యా స్వస్తి

ఐక్యరాజ్యసమితి అక్టోబరు 18

ఐక్యరాజ్య సమితి కార్యనిర్వహణకూ జరిగేతాత్కాలిక ఏర్పాటు విషయంలో తమ కార్యదర్శిత్రయ ప్రతిపాదనకు స్వస్తి చెబుతున్నటు రష్యా నేడు ప్రకటించినది.

సోవియట్ ఉప విదేశాంగ మంత్రి వాలెరిన్ జోరిన్ విలేకరుల గోష్ఠిలో మాటాడుతూ తాత్కాలిక ప్రధాన కార్యదర్శికి ఏడుగురు డిప్యూటీలను నియమించటానికి కూడా తాము సిద్ధమేనని అన్నారు. అయితే కార్యనిర్వాహక వరంలోపీటో అధికారం మాత్రం ఉండరాదని అన్నారు.

పొగాకు గాదు... 3

పొగాకు ఉపయోగము దాని వాడుక ఆపివేయండి అంటే ఆరోగ్యం, ఇబ్బందులు మరియు ఖరీదైన రోగములకు వ్యాపించవచ్చు. 1508 లో వాడ్డు గీయబడిన తత్వంలోనే పనామా 'లమాలా' మరియు 'బంగారు ఉపమము' మన దేశానికి రీతిగా పర్యాటక, అప్పుడు ఆగాడుకు అవి దాంతరేళ్ళ కలం దూరంలో అభివృద్ధిగా నడుచుకున్నవి. ఆరోగ్యకరమైనది పొగాకు పంటే ముఖ్య రాష్ట్రాలు, కొంకణ, బిహార్, ఆంధ్ర, తెలంగాణ్, మద్రాస్, మైసూర్.

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్ము వరకూ మందిది

GT. 703 TEL

పంచాంగం

శనివారం

14 అక్టోబరు 1961

శ్రీ ప్లవనామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ పంచమి రాత్రి 1-16 వరకు, జ్యేష్ఠ తెల్లవారు జామున 5 1 వరకు వర్జ్యం ఉదయం 10 39 వరకు

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు తేజి, ప్రత్తినూలు మంది, నూనె దినుసులు తేజి, మందు దినుసులు తేజి ధాన్యాలు అపరాలు నిలకడ.

రైతులకు:- బావులు తోవ్వటకు నీటి వనరులు ఏర్పాటు చేయుటకు పశుసమృద్ధికి అనుకూలము

మంచిచెడలు:- వ్యాపార ఉద్యోగాలకు, ప్రయాణాలకు, వ్యాజ్యాలకు, పశికిళ్ల సలహాలు పొందుటకు అధికారుల దర్శనములకు, నౌకరితో వ్యవహరించుటకు ధనసహాయం పొందుటకు, అగ్రిమెంట్లకు, కంట్రాక్టులకు మంచిది.

అదృష్ట సంఖ్యలు 5-0-1

ఆంధ్రభూమి

శనివారం 14 అక్టోబరు, 1961

కమ్యూనిస్టుల ఎన్నికప్రణాళిక

దేశంలోని రాజకీయ పార్టీలన్నీ ఒకయెత్తు; కమ్యూనిస్టు పార్టీ ఒక ఎత్తు. బలంలోనూ ప్రజాదరణలోనూ కాదు; ఊరందరిదీ ఒక ఎత్తు, ఉలిపికట్టెది ఒకఎత్తు అనే అర్థంలో ప్రతి రాజకీయ పార్టీకీ ఏవో కొన్ని దార్శనిక్యాలుండవచ్చును. దేశానికి క్షేమకరం కాని సిద్ధాంతాలను అవి ప్రచారం చేయవచ్చును. కాని ఆ పార్టీల మూలవేళ్లు మన గడ్డలోనే ఉన్నాయి. కమ్యూనిస్టు పార్టీ మూలవేళ్లు మాత్రం మన దేశంలో లేవు: యింకెక్కడో ఉన్నాయి. కమ్యూనిజం అనేది ఒక అంతర్జాతీయ మతం. దాని మత గురువులు ఎక్కడో ఉన్నారు. ప్రపంచంలోని కమ్యూనిస్టు లందరి తరపునా గురువులు ఆలోచించి పెడతారు. స్వబుద్ధి నువయోగించి స్వంతంగా ఆలోచించవలసిన బాధ, మన కమ్యూనిస్టులకు లేదు. అంతర్జాతీయ కమ్యూనిజపు తోకపట్టుకుని, కళ్లుమూసుకుని నడుచుకుంటూ పోవడమే వీరి కర్తవ్యం.

భారత కమ్యూనిస్టు పార్టీవారి ఎన్నికల ప్రణాళిక మొన్ననే ప్రచురితమైనది. దేశ స్వరూపాన్ని, జీవన విధానాన్ని కూలంకషంగా ఎలా మార్చివేయాలో అందులో విపులంగా ఉంది. దాన్ని చదివేవారు మొట మొదట జ్ఞాపకం ఉంచుకోవలసింది వారి భాష. మాటలకు వారిచ్చే అర్థాలే వేరు. "ప్రజాస్వామ్యం" "ప్రజాతంత్రం", "శాంతి", "ప్రగతి", "ప్రజలు" వగైరా ఎన్నో మాటల్ని వారు సామాన్యార్థంలో కాక, తాము యిచ్చిన ప్రత్యేకార్థంలో వాడతారు నన్నయ భారతంలో - బకాసురుడి పథఘటంలో-అతడి మాటలు భీముడికి అరంకాక "పీనిబాస వేరు" అని విస్తుపోతాడు. కమ్యూనిస్టుల విషయంలో కూడా పీరి బాస వేరు అని మనం అనుకొని సరిపెటుకోవాలి. కమ్యూనిస్టుల ప్రణాళికను కమ్యూనిస్టు నెఘంటికార్థంలోనే చదువుకోవాలి.

ప్రణాళికలో మొటమొదట వారు హెచ్చరిస్తున్నది రెండు కాంగ్రెస్ పార్టీకున్న "మోట మెజారిటీ"ని దెబ్బలుకొటాలని సహజమే అది పోతే పక్క పార్టీలన్నింటి కోరికా అదే. బలాబలాలు పరీక్షించుకోవడానికే ఎన్నికలు కమ్యూనిజం అమలులోకొస్తే అసలు ప్రజాస్వామిక ఎన్నికలే ఉండవనే సంగతి అటుంచుదాము. నడు కాంగ్రెసును ఓడించడానికి, దేశంలోని జాతీయ ప్రజాస్వామిక, ప్రగతి శకులన్నీ కలిసి ఐక్య సంఘటన నిర్మించాలనీ, యీ చరిత్రాత్మక ఘంటు నిర్మించడానికి కమ్యూనిస్టు పార్టీ కంకణం కట్టుకున్నదనీ అ మహత్తరకృషిలో ప్రజల సహకారం; ప్రోత్సాహం కావాలనీ పార్టీ ప్రణాళిక శంఖం ఊదుతున్నది.

జాతీయ ప్రజాస్వామిక ఘంటుల నిర్మాణం అనేది కమ్యూనిస్టులు అవసరమైనప్పుడలా వేసే ఎత్తుగడ అరేబియా ఒంటె కథ వలె ఘంటు నిర్మించాక తక్కిన పార్టీలను కమ్యూనిస్టులు ఎలా కబళించి జీర్ణం చేసుకుంటారో తూర్పు యూరపు రాజ్యాల చరిత్ర రుజువు చేస్తుంది. వీరి ఎత్తుగడ వల్ల వంచితులయే రాజకీయ పార్టీలు దేశంలో లేవు.

సుదీర్ఘమయిన వీరి ఎన్నికల ప్రణాళికలో- పేదలూ, వ్యవసాయ కూలీలూ- బంజర్లూ- పన్నుల భారం మొదలయిన మా మూలు రోకటిపాట నినాదాలటుంచి గమనించదగిన రెండు మూడు కొత్త అంశాలున్నవి. మొదటిది రాజ్యాంగంలో ఇండియా ప్రెసిడెంటు అధికారాల గురించినది. విపత్కర పరిస్థితులలో ప్రెసిడెంటుకున్న అసాధారణ అధికారాలను తొలగించాలట. ఒక రాష్ట్రంలో మెజారిటీ ఎన్నుకున్న మంత్రివర్గం పదవిలో ఉన్నప్పుడు దానివి ఎటి పరిస్థితులలోను తొలగించే అధికారం ప్రెసిడెంటుకి గాని, కేంద్రప్రభుత్వానికి గాని ఉండకూడదట.

అనగా- కేరళలో వారికి లభించిన అవకాశంవంటిది ఎప్పటికైనా లభిస్తే- వారు ఏం చేసినా గద్దెదించడానికి వీల్లేకుండా రాజ్యాంగం మార్చాలన్నమాట.

రాష్ట్ర గవర్నర్లను ప్రజలు ఎన్నుకోవాలని యింకొక సూచన. దీనిపై వ్యాఖ్య అనవసరం అలాగే ఎన్నికలలో ప్రొపోర్షనల్ రిప్రెజెంటేషన్ సూత్రం అమలులోకి రావాలట.

గంభీరమైన యీసూచనలన్నింటికీ ఒకటే అర్థం: ఇప్పుడున్న రాజ్యాంగం పోటింగు పద్ధతీ- అమలులో ఉన్నన్నాళ్ళు కమ్యూనిస్టులు అధికారంలోకివచ్చే అవకాశం లేదు. ప్రజాస్వామిక పద్ధతులలో ప్రజల వోట్ల బలం మీద వారు పదవిలో కి రాలేరు అంచేత, వారికి నదుపాయంగా ఉండే పద్ధతిలో రాజ్యాంగాన్ని మార్చాలి.

రూల్సు ప్రకారం, అర్హతల ప్రకారం ఉద్యోగం దొరకదని తెలుసుకున్న అభ్యర్థి, అసలు రూల్సునీ, అర్హతలనూ, ఆఫీసు పద్ధతులనూ-తనకు అనుకూలంగా మార్పించమంటున్నాడు అర్హతలు సంపాదించుకునే శక్తి తనలో లేదు అదిశక్తి లేని ఉడుకుబోతుల సైకాలజీ గాని, ఆరోగ్యవంతుల లక్షణం కాదు

ఇండియా భూభాగాన్ని చైనా దురాక్రమణ చేసింది. ఆ వ్యక్తి అసలే ఉండకపోతే బాగుండదని, ప్రణాళికలో ఆ అంశాన్ని కమ్యూనిస్టులు గోడమీది పిల్లివాటంగా చేర్చారు ఇండియా భూభాగపు సరిహద్దుల రక్షణన్న వారూ సమర్థిస్తారట ఇండియా చైనాలు యీ సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా, పరస్పర స్నేహానికి భంగం రాకుండా పరిష్కరించుకుంటారని పార్టీ అభిలషిస్తున్నదట.

చైనా దురాక్రమణ పట మొత్తం భారతజాతిఆగ్రహం చెందినా, కమ్యూనిస్టులు యింకా నీళ్ళు నములుతూనే ఉన్నారు. చైనా చర్య "దురాక్రమణ" అని స్పష్టంగా నోరారా అనలేకపోతున్నారు. అటువంటి పార్టీని జాతీయ పార్టీగా పరిగణించడం భారతీయుల ఆత్మ గౌరవానికే కళంకం.

కాని అటువంటి పార్టీని యింకా మన ప్రజాస్వామ్యం మన రాజ్యాంగం సహిస్తున్నవి; ప్రజాస్వామ్య సిద్ధాంతాలకే వ్యతిరేకంగా ప్రవర్తించడాన్ని భరిస్తున్నవి. ఒక స్వేచ్ఛా దేశంలోని ప్రజాస్వామ్యపు విశిష్టత అదే.

వేగన్ల సంఖ్యను పెంచాలి

రైల్వే మంత్రికి శ్రీమతి అమ్మన్నరాజా విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 13

ప్రజల పదుపాయానికి అనుగుణంగా రైళ్ల రాకపోకలను మార్చాలనీ, ధాన్యం ఎగుమతి దార్లకు పదుపాయంగా ఉండే రీతిలో వేగన్ల సంఖ్యను పెంచాలనీ ప్రయాణీకుల సౌకర్యాన్ని సౌకర్యం చేయకూడదనీ పార్లమెంటరీ రైల్వే వినియోగదార్ల సంఘ సభ్యురాలు అయిన శ్రీమతి అమ్మన్నరాజా (యం ఎల్ ఎ) ఇటివల రైల్వే మంత్రి జగజీవన్‌రాం ఇక్కడికివచ్చినప్పుడు నివేదించారు

భీమవరం లివెల్ క్రాసింగ్ వద్ద వంతెనను నిర్మించాలని భీమవరం వాణిజ్య మండలి వారు రైల్వే మంత్రిని కోరారు.

మద్రాసు-వాలేరుల మధ్య రైల్వే లైను పెంచాలనీకృష్ణా, గోదావరులపై రైల్వేవంతెనల సంఖ్యను పెంచాలనీ కూడా నూచించారు

శ్రీ జగజీవన్‌రాం సమాధానమిస్తూ ప్రజల కోర్కెలు సమంజసంగా అన్నా, ప్రభుత్వానికున్న ధనాభావం వల్ల వీటినన్నిటిని, సకాలంలో నెరవేర్చ లేక పోతున్నామన్నారు.

రవాణా మంత్రి కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబరు 18

రవాణా మంత్రి శ్రీ యస్ బి. పి పటాభిరామారావు విజయవాడ వెళ్ళి అక్కడి నుంచి గుడివాడలో జరిగే లారీ వర్కర్లు అపోసిషన్ ప్రదర్శన వార్షిక సమావేశానికి హాజరయేందుకు వెళ్లారు.

16 న తిరిగి హైదరాబాద్‌కు రాగలరు 18 న విజయవాడ వెళ్ళి అక్కడి నుంచి కపిలేశ్వరపురం, కాకినాడలను సందర్శించి 23 న తిరిగి మద్రాసు చేరారు అక్కడి నుంచి విమానంలో ఢిల్లీ వెళ్ళి రవాణా అభివృద్ధి మండలి సమావేశానికి హాజరవుతారు. 27 న హైదరాబాద్ తిరిగి వస్తారు.

పి. డబ్ల్యు. డి. సిబ్బంది సంఘం

హైదరాబాద్ అక్టోబర్ 18

పి డబ్లు డి సిబ్బంది సంఘం (భవన నిర్మాణశాఖ) అధ్యక్షుడుగా శ్రీ మొలక్‌రాంను ఎన్నుకొన్నారు. శ్రీ అలీఖాన్‌ను కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు సరసింహులు, సరార్ అలీఖాన్ ఉపాధ్యక్షులుగాను అహ్మద్ అలీఖాన్‌ను కోశాధికారిగా ఎన్నుకొన్నారు.

ఉద్యోగం భద్రతా వేతనాల సంఘ సిఫారసుల అమలు ప్రయాణపు భత్యం, దుస్తులు మొదలైన వాటిలో జాప్యాన్ని నిరసిస్తూ తీర్మానించారు.

హైదరాబాద్, అక్టోబర్ 18

నిజామాబాద్ పురపాలకసంఘంలో మాంసం మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వాన్ని రు. 10 వేలు ఋణం కోరారు.

విజయవాడలో విద్యుత్‌శాఖ సిబ్బంది ప్రదర్శనలు

అక్టోబరు 15 నఏర్పాటుచేయుటానికి నిర్ణయం

హైదరాబాదు, అక్టోబరు 13

విద్యుత్‌శాఖ సిబ్బందికోర్కెలను ప్రభుత్వం ఇంతవరకు తీర్చనందుకు నిరసనగా అక్టోబరు 15 న విజయవాడలో ప్రదర్శనలు జరపటానికి ఆంధ్రరాష్ట్ర విద్యుత్‌శాఖ సిబ్బందివారు నిర్ణయించారు.

ప్రభుత్వం ఎన్నికహామీలు ఇచ్చిన పబ్లిక్ వర్క్సుమంత్రి ఎన్ని వాగ్దానాలు చేసిన ప్రావిడెంటుఫండు చట్టం ఫ్యాక్టరీచట్టం రిటైరుమెంటు సౌకర్యం మొదలైనవాటిలో ఇంతవరకు చర్యలు తీసుకోవటం జరగలేదని యీ సంఘ అధ్యక్షుడు శ్రీ కె యల్ నరసింహం యం. పి., అన్నారు

విశాఖపట్టణం వర్కర్లలోపనివారి తగ్గింపు ప్రమోషన్లు నిలుపుచేయటం మొదలైనవి ఇంకా సాగుతూనే ఉన్నాయి 1 2 గ్రేడుల పోస్టుమెన్‌కు 1958 ఆగస్టు 1 నుంచి కొత్త స్కేళ్లను అమలుచేసి వివక్షయంపై ఇచ్చిన హామీని ఇంతవరకు నిలబెట్టుకోలేదు. పేస్కేల్సును మార్చటం కాని కొత్త కరువుభత్యాన్ని అమలుచేయుటం కాని జరగలేదు తాత్కాలిక పనివారి ఇబ్బందులు అలాగే ఉన్నాయి అని శ్రీ నరసింహం అన్నారు

ఇతరశాఖలోని కార్మిక సంఘాలన్నీ విద్యుత్‌శాఖవారి కోర్కెలను బలపరచాలనికూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

సికింద్రాబాద్‌లో సోషలిసు అధ్యక్షులు

సికింద్రాబాద్, అక్టోబర్ 13

సికింద్రాబాద్ పశ్చిమ కంటోన్మెంటుతో కలిపి సియోజక వర్గానికి శ్రీ యం. సాంబమూర్తిని, సికింద్రాబాద్ తూర్పు నియోజక వర్గానికి కంటోన్మెంటు బోర్డు సభ్యుడు శ్రీ జి యం. అంజయ్య ఎం ఎ ను పోటీలను పార్టీ అభ్యర్థులుగా ఎన్నికలలో పోటి చేయడానికి నిరయిస్తూ, నిన్న హైదరాబాద్ జిల్లా పార్టీ తీర్మానించింది.

శ్రీ శివరతన్ సభాధ్యక్షత వహించారు.

ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్

మూడేడవరకు పొడిగించాలని మహామండలి తీర్మానం

విజయవాడ అక్టోబర్ 18

ఆయుర్వేదాచార్య శ్రీ శివానుల హృదయశాస్త్రి అధ్యక్షతను ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహా మండలి కార్యవర్గ సమితి సమావేశమునందు ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్ అక్టోబరు 17 తో నిలుపుదల చేయకమూడేండు పొడిగించవలసినదని తీర్మానించారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యం యస్ జి ఓ 266 ప్రకారం ఉచిత వైద్యశాలలు యం యస్ జి ఓ 2266 ప్రకారం సాధించిన ఆరోగ్య కేంద్రములు పరిశీలించి తగిన గ్రాంటు లభ్య పరచవలసినదని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు ఆంధ్ర తెలంగాణా ఆయుర్వేద బోర్డుల కలయికతో ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద బోర్డు నిర్మించి, ఆయుర్వేదాభివృద్ధికి ఆయుర్వేద వైద్యుల రక్షణకు తోడ్పాటు లభ్యపరచ వలసినదిగా ప్రభుత్వమును కోరారు అంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి దాశాలను విచారించి శ్రీ కవిరాజ్ మోహన్ ప్రధాన కార్యదర్శిగాయున్న మహామండలియే స్థిరమయిన మహామండలియని కోరుతీర్పు లభ్యమైనందుకు హర్షిస్తూ తీర్పు ననుసరించి కార్యక్రమము జరుపుటకు నిరయించారు.

మహామండలి శాఖా సంస్థలయిన విశాఖపట్నం పశ్చిమ గోదావరి గుంటూరు జిల్లా మండలిల కార్యదర్శులు అకస్మిక మరణంపట్ల సానుభూతి ప్రకటించారు.

హనుమాన్ జంక్షన్ వద్ద పేపరు మిల్లు

ప్రైవేటు కంపెనీచే ఏర్పాటుకు సన్నాహాలు

(ఆంధ్రభూమి విలేఖరి)

హనుమాన్‌జంక్షన్ అక్టోబర్ 18

కృష్ణాజిల్లాలోని హనుమాన్ జంక్షన్‌కు మైలుదూరంలో నున్న నూజివీడు రైల్వే స్టేషను దావులో ఒక ప్రయివేటు కంపెనీ వారిచే పేపరు మిలు పెటుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి స్థలంకొనుబడి జరిగింది. మొతం యీ ప్రయివేటు సంస్థవారు 14 లక్షలు రూపాయలు ఖర్చుతో యివ్వట పేపరు మిలు పెటగలరని తెలిసింది కాగితం పరిశ్రమకు కావలసిన అన్ని సౌకర్యములుగల యీ ప్రాంతంలో యివ్వట పేపరు మిలు స్థాపనలో స్థానిక శాసనసభ్యులు శ్రీ యం ఆర్ అప్పారావు ఎంతో కృషి చేస్తున్నట్లుగా తెలుస్తుంది

యివ్వటకు 6 మైళ్ళ దూరంలో గల గొల్లపలి హనుమాన్ జంక్షన్ వద్ద వంతెనదాపు వ్యాకరీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లుగా అనుకుంటున్నారు

కళాశాలలో కార్యవర్గం

హైదరాబాద్ అక్టోబరు 13

లలిత కళలలో యువకులకు అవకాశ కలిగించేందుకై ఏర్పడిన 'కళాసేవ' యీ నెల 8న జరిగిన సమావేశంలో యీ క్రింది వారిని ఎన్నుకొన్నారు:

అధ్యక్షుడు. శ్రీ కె వెంకటేశ్వర్రావు, ఉపాధ్యక్షుడు శ్రీ యం రామారావు కార్యదర్శి శ్రీ బి యస్ యస్ రామచంద్రరావు సంయుక్త కార్యదర్శి: శ్రీ అదిరాజు వెంకటేశ్వర్రావు కోశాధికారి: శ్రీ బి రామదేవరావు సభ్యులుగా సిరికొండరెడ్డి కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

నిజాం చక్కెర ఫ్యాక్టరీ విస్తరణ

(ఆంధ్రభూమి వార్తాప్రతినిధి)

హైదరాబాదు అక్టోబరు 13

నిజాం చక్కెర ఫ్యాక్టరీ విస్తరణ చురుకుగా సాగుతోంది

క్రషర్, న్యూమిల్, మిల్టర్బిన్ లివిలర్, న్యూకెన్ టక్‌లకు పునాదులు వేసేసిన పూర్తయింది

ఇంజనీరింగు విద్యార్థులకు సూక్ష్మ గ్రహణ శక్తి

అవసరమని శ్రీ కె. వి. సుబ్బారావు ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 13

ఇంజనీరింగు విద్యార్థులకు సూక్ష్మ గ్రహణ ఉండటం అవసరమని కె. వి. సుబ్బారావు డి. ఇంజనీరు శ్రీ కె. వి. సుబ్బారావు ప్రభుత్వ పాలిటెక్నిక్ వద్ద ఇంజనీరింగు విద్యార్థి సంఘానికి యీనెల 10 న ప్రారంభోత్సవం చేసి ఉద్బోధించారు.

సూక్ష్మ గ్రహణశక్తి త్వరితంగా నిరయానికి రావటం ఇంజనీరింగు విద్యార్థులకుండవలసిన ప్రధాన లక్షణమన్నారు

కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యక్షుడు అయిన శ్రీ జేసుదాస్ డేవిడ్ అతిథులకు స్వాగతం చెప్పారు

ఈ కళాశాలలో జూనియర్సు కాక 550 మంది విద్యార్థులున్నారు 4 లక్షల ఖర్చుతో 40 ఎకరాల స్థలాన్ని సంపాదించి యీ కళాశాలను యీ స్థలంలో ఏర్పాటు చేశారు 150 మంది విద్యార్థులకు వసతి కల్పించే హాస్టలున్నది స్థలాభావంవల్ల అన్ని పరిశ్రమలను ఏర్పాటు చేయటానికి వీలులేకపోయింది అని శ్రీ జేసుదాసు తన సంగతం లో అన్నారు విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ జవహర్‌లాల్ నివేదికను చదివారు ఈ సంఘానికి ప్రారంభోత్సవం చేయవలసిన మూవరింటెండింగు ఇంజనీరు శ్రీ టి భావనారాయణరావులవందున అయిన ప్రసంగాన్ని చదివారు.

పథ అనంతరం శ్రీ యం వి రామమూర్తి శ్రీ పి సూర్యరావు పాటకచేరి జరిగింది

కుమారి పద్మ ఇందిర కుమారి ప్రసూనా భరతనాట్యం జరిగింది

నూతన కార్యవర్గం

తరువాత యీ క్రింది వారిని మాతన కార్యవర్గానికి ఎన్నుకొన్నారు శ్రీయుతులు కె వెంకటేశ్వర్రావు పి వి రామారావు సంయుక్త కార్యదర్శులు. శ్రీ కె. రామకృష్ణ జాయింటు సెక్రటరీ

శ్రీ కె నాగేశ్వర్రావు అర్ సెక్రటరీ శ్రీ జి సీతారామారావు క్రీడల శాఖ కార్యదర్శి

మహారాష్ట్ర సబినస్పెక్టరుపై చార్మినార్‌పోలీసుకేసు

హైదరాబాదు అక్టోబరు 13

మహారాష్ట్ర పోలీసు సబిన్స్పెక్టరు పెరా. స్థానిక వర్తకునిపైనా చార్మినార్ పోలీసులు రెండు కేసులు దాఖలు చేశారు

మహారాష్ట్ర వెపున ఒక లారీని దొంగిలించటం జరిగింది కొల్లాపూరు పోలీసులు యీ సందర్భంలో ఒకరిని అరెసు చేయడానికి ప్రయత్నించగా తగాదా జరిగింది. మొన్న మధ్యాహ్నం గం 1-30 వి లకు పతర్‌గట్టిలోని ఒక దుకాణంలో కొల్లాపూరు పోలీసులు ప్రవేశించగా వారిని లోనికి ప్రవేశించనివ్వలేదు అనేక మంది దారినిపోయే వారు ఇది చూశారు

పోలీసులు తనను కొట్టారని ఆ వర్తకుడు అంటాడు. కొల్లాపూరు దొంగతనంతో తన కేమీ సంబంధం లేదంటాడు

వారో అది రుజువు చేసింది కొంతమంది విదేశీ సాంకేతిక నిపుణులు మొటమొదటి ఎలక్ట్రిక్ రైలింజనును ఉత్పత్తి చేయడానికి కనీసం 14 మాసాలు పడుతుందన్నారు కాని మన చిత్తరంజన్ సాంకేతిక నిపుణులు విదేశం నుండి ఎలక్ట్రిక్ విడిభాగాలు రావడంలో ఆలస్యం జరిగినా, 12 మాసాలలోనే ఎలక్ట్రిక్ రైలింజనును తయారు చేయగలరు

సాంకేతిక వివరాలు

ఆ రైలింజనును మొట మొదట మన ప్రధాని నెహ్రూ బ్రాక్షను మీదకు విడుదల చేయనున్నారు ఆ ఇంజను పెంట్రల్ రైల్వేకు కేటాయింపబడింది దురదృష్టమైన పశ్చిమ కనుమలలోని రైల్వే గుండా ప్రయాణీకుల రైళ్లను గాని గూడ్సు రైళ్లను గాని తీసుకు వెళ్లడానికి అది ఉపయోగ పడుతుంది అది 560 టన్నుల ఎక్స్‌ప్రెస్ ట్రెయినును గంటకు 65 మైళ్ల గరిష్ట వేగంతోగాని 2000 టన్నుల గూడ్సు రైలును గంటకు 45 మైళ్ల వేగంతోగాని తీసుకువెళ్లగలదు. దాని నిర్మాణంలో ఎన్నో భద్రత నదుపాయాలు పొందుపరచబడి ఉన్నాయి సాంకేతికంగా అదునిక రక్షణలన్నీ అందులో చేర్చబడ్డాయి

చిత్తరంజన్ కర్మాగారానికి ఎలక్ట్రిక్ రైలింజన్ నిర్మాణం ఒక గర్వకారణం వారి శక్తికి ఒక జ్ఞాపకమైన నిదర్శనం దీనితోపాటు సీమ్ యింజన నిర్మాణాన్ని కూడా అభివృద్ధి పరచుకుంటూ ముందుకుసాగుతున్నది.

ఆకాశవాణి

ఆదివారం

15 10-61

హైదరాబాదు-ఎ

409 4 మీ (740 కిలోసై)

ఉ: 6.30* సుప్రభాత్ నవగ్రహ మంగళ శో: 6 35 భక్తిరంజని: దేవిస్తుతి నవరాత్రి ప్రత్యేక కార్యక్రమము 6 55 కార్యక్రమ వివరణ 7.00 తెలుగులో వార్తలు 7-15 'అమరవాణి' 7.30 భీమ్‌సేన్ జోషీ: తుమ్రీ భైరవి 7-45 సంగీత కచేరి 8 00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఇండియన్ మార్స్టుమ్స్ 8 35 సుబద్ధ సంగీత 8.45 పిల్లలకు పాటలు 9 00 'ఇన్ద్రాంకిలియ' 9.30 ప్రసార సమాప్తి.

మ: 12 30* చిత్రీజగత్ 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము 1-45 చిరామసంగీతం 1-50 తెలుగులో వార్తలు 2.00 ప్రాదేశిక మగమ్ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం 3.00 రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (తెలుగు) 4 00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా: 6-00* స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6-15 'నగరవాణి' 7.00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ కోతలకు భావగీత్ 7.30 నాటిక (ఉర్దూ) 8.00 చిత్రీకరణ 8.30 భీమ్‌సేన్‌జోషీ: ఖయాల్ 9.00 ఆంగ్లమున వార్తలు 9-15* ఉర్దూలో వార్తలు 9.45 ఓలేటి వెంకటేశ్వరు 11.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

40 02 మీ (6120 కిలోసై)

ఉ: 6.30 హైదరాబాద్ ఎ వలె 8.45 ఈదర వాగరాజు. మారెళ్ళ కీరవరావు: వయొలిన్ ఎ వెంకటేశ్వరరావు: మృదంగం 9.30 ప్రసార సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 2.10 శాస్త్రీయ సంగీతం 2.20 హైదరాబాదు ఎ వలె 4.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

సా: 6.00* హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఈదర వాగరాజు 8.00 హైదరాబాదు ఎ వలె 9.15 రాగలక్ష్మి: నవరస కన్నడ 9-30 హైదరాబాదు ఎ వలె 9 45 పాల్కురికి సోమనాథ యుగము: వాటిక 10.45 హైదరాబాద్ ఎ వలె 11.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ: 6 30 సుప్రభాతం 6.35 భక్తిరంజని 6 55 ప్రసార విశేషాలు 7.00 తెలుగులో వార్తలు 7-15 అమరవాణి (హైదరాబాద్ నుండి రిలే) 7 30 త్యాగరాజస్మృతి సమారాధనం 7-45 సంగీతకచేరి 8-00 ఆంగ్లమున వార్తలు 8 15 హిందీలో వార్తలు 8.30 పాలవెల్లి 9 00 ప్రసార సమాప్తి.

మ: 12 30 మదురై మణిఅయ్యర్ 1-00 అలీ అక్బర్ ఖాన్: సరోద్ 1.30 లలిత సంగీతం: వి. వరళ. 1.50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 3.00 హైదరాబాద్ వలె 4 00 ప్రసార సమాప్తి 6-00 సాంకేతిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం భక్తప్రహ్లాద 7.00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 కల్పలత శ్రోతలు కోరినపాటలు 8.00 చెంబోలు వెంకటశాస్త్రి వీణ 9.00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత సంగీతం: వి వరళ 9.45 పాల్కురికి సోమనాథ యుగము: వాటిక హైదరాబాద్ నుండి రిలే) 10-15 సంగీత వాటిక గీతాలు 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

చరిత్ర నిర్మిస్తున్న చిత్తరంజన్ కర్మాగారం

రచన: జి. పి. షహానీ

(మాజీ జనరల్ మేనేజర్, చిత్తరంజన్)

ఇండియాలో ప్రప్రథమంగా నిర్మించిన ఎలక్ట్రిక్ రైల్వే ఇంజనును రచయిత యీ వ్యాసంలో వివరిస్తున్నారు. ఈ రోజున ఆ రైల్వే ఇంజనును భారత ప్రధాని శ్రీ నెహ్రూ బ్రాక్ మీదికి విడుదల చేస్తున్నారు. సంవత్సరానికి 164 రైల్వే ఇంజను ఉత్పత్తి చేస్తున్న చిత్తరంజన్ కర్మాగారం బ్రాడ్‌గేజ్ స్టీమ్ ఇంజన విషయంలో మన రైల్వేలను స్వయం సమృద్ధం చేసింది.

ఇండియాలో రైలుమార్గాలు ప్రవేశ పెట్టి 108 సంవత్సరాలు అయినా 1947 లో మనకు స్వాతంత్ర్యం వచ్చేవరకూ రైల్వేవారి, కృషి రెండు విషయాలకే పరిమితమై ఉండేది. రైలు బళ్లను నడిపించడం, రైల్వే దారిని బళ్ళనూ వాడుకకోసం వక్రమంగా ఉండేటు జాగ్రత్త పడడం. అంతే రైల్వేకు కావలసిన సామగ్రి విడిభాగాలు, పరికరాలు - అన్నింటికి విదేశాలనుండి దిగుమతులపైన ఆధారపడేవారు.

1947 లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాతనే - మన రైల్వేలకు కావలసిన బళ్ళు బోగీలూ పోర్సు, పరికరాలు - వీటి విషయంలో స్వయం సమృద్ధిని సాధించడం గురించి రైల్వేశాఖ శ్రద్ధవహించడం ప్రారంభమయినది అప్పటి నుండి - ముఖ్యంగా మొదటి రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో - దేశీయంగా రైల్వే పరికరాలను ఉత్పత్తి చేసుకునే అవకాశాలను అభివృద్ధి పరచి దిగుమతులను వీలయినంత వరకూ తగించడానికి ప్రయత్నాలు జరిగాయి.

మ్యాగ్దర్శియైన చిత్తరంజన్

1948 లో పశ్చిమ బెంగాల్‌లోని చిత్తరంజన్‌లో భారత రైల్వేలు అవిరి ఇంజనును ఉత్పత్తి చేయడం కోసం ఒక కర్మాగారాన్ని నెలకొల్పాయి. అక్కడ ఉత్పత్తి అయిన మొటమొదటి స్టీమ్ ఇంజను 1950లో బయటకు వచ్చింది. బి జి సమూనా ఇంజన్లను అందులో ముఖ్యంగా గూడ్సు బళ్లకు ఇండియా రైల్వేలకు ప్రమాణంగా ఉన్న డబ్ల్యు జి. ఇంజన్లను ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న చిత్తరంజన్ కర్మాగారం నుండి 1961 ఆగస్టు అంతానికి 1240 బి జి ఇంజను ఉత్పత్తి అయాయి అందులో 1230 ఇంజన్లు డబ్ల్యు. జి సమూనావి మిగతా వది డబ్ల్యు. టి సమూనావి

డబ్ల్యు టి సమూనా ఇంజన్లు, బ్యాంచి లైనులలో ప్యాసింజరు ఏర్పాటు చేయడానికి నిర్ణయం జరిగింది ఈ కొత్త పద్ధతివల్ల పొదుపు కలిగి, సామర్థ్యం కూడా హెచ్చుతుంది అటు తర్వాత, రెండవ ప్రణాళిక కాలంలో యీస్టరన్ సౌత్ - యీస్టరన్ రైల్వేలలో, వేలబొగ్గు ఉక్కు ఉత్పత్తి ప్రాంతాలలో యీ ఏ పి ఎలక్ట్రిక్-దాని నిర్మాణంలో చెప్పుకోదగిన అభివృద్ధి జరిగింది మమూలు 650 మైళ్ళ రూట్ మైళ్ళ దారి యీ విధంగా మార్పబడింది

మూడవ ప్రణాళిక కాలంలో మమూలు 1100 రూటు మైళ్లలో యీ విధంగా ఎలక్ట్రిక్ రైలు దారిని నిర్మించడానికి నిశ్చయించబడింది ఈ విధంగా ఎలక్ట్రిక్ రూట్ మైలేజీ పెరగడంతో ఎలక్ట్రిక్ ఇంజన అవసరం కూడా చాలా హెచ్చింది అందువల ఎలక్ట్రిక్ ఇంజన ఉత్పత్తి ఎంత అవసరమో స్పష్టమయింది

ఎలక్ట్రిక్ ఇంజన్ అత్యావశ్యకత

ఒకశతాబ్దానికిపైగా అవిరిఇంజనుతో రైల్వే నిర్వహణలో మనకు అపారంగా తోడ్పడాయనేది వాస్తవమే కాని త్వరితంగా దేశం పారిశ్రామికాభివృద్ధి చెందుతున్న యీ నాడు గూడ్సు ట్రాఫిక్కు నివారితంగా పెరిగిపోతూంటే కేవలం అవిరి ఇంజన్లమీద ఆధార పడడం స

విభేదాలు విస్మరించి ఐక్యత సాధన

కాంగ్రెస్‌వాదులకు శ్రీ నెహ్రూ ఉద్బోధ

అలహాబాదు, అక్టోబరు 13

"విభేదాలను మరచి కాంగ్రెస్ సంస్థను బలవత్తరం చేయండి అని కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రధాని శ్రీ నెహ్రూ నేడు విజ్ఞప్తి చేశారు;

అలహాబాదు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ వైయక్తిక ప్రయోజనాలకంటె పార్టీ శ్రేయస్సును ప్రతి కాంగ్రెస్ కార్యకర్తా మిన్నగా భావించవలసి వుంటుందన్నారు.

"కాలానుగుణ్యంగా మనంకూడా వ్యవహరించవలసి వుంటుంది. పామ్యవాదం, పంచాయతుల ప్రాతిపదికలుగా దేశం అభివృద్ధి సాధించాలి. ఈ రెండూ లేనిదే ప్రగతి అసాధ్యం" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన మతకలహాలను గురించి ప్రస్తావించి అటువంటి సంఘటనలు సిగుచేటు అనీ దేశశ్రేయస్సుకు ప్రమాదకరం అనీ అన్నారు

కాంగ్రెస్ వాదులలో ఐక్యతను సాధించడానికి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ పి జైన్ చేస్తున్న కృషిపట్ల శ్రీ నెహ్రూ సంతృప్తిని ప్రకటించారు.

నడ్డన వ్యవహారాల శిక్షణకు కాలేజి

న్యూఢిల్లీ అక్టోబరు 18

కేటరింగు సంస్థా విషయక మేనేజిమెంట్లలో శిక్షణ ఇచ్చే ఒక కేటరింగు కాలేజి న్యూఢిల్లీలో 1962 జనవరి నుంచి ప్రారంభమవుతుంది పోషకశక్తి సంపూర్ణాహారం, శాస్త్రీయ ఆరోగ్య పద్ధతులలో కేటరింగు మొదలైనవాటిని గురించి శిక్షణ ఇస్తారు. వ్యక్తిత్వం కొతగా నలకోల్పి ఇటి కళాశాలలో ఇది మొదటిది. మిగిలిన రెండూ ఒకటి కలకత్తాలోనూ రెండవది ముద్రాసులోనూ నెలకొల్పనున్నారు. లోగడే బొంబాయిలో (అంధేరీ) లో నెలకొల్పిన మరొక కళాశాల శాశ్వత స్థాయిలో పునర్నిర్మించబడుతుంది.

ఈ కళాశాలలో మూడేళ్ల డిప్లొమా కోర్సులు వున్నాయి. పెద్ద పెద్ద హోటళ్లలో మేనేజర్లుగా పండడానికి యీ కళాశాలలో ఉన్నత శిక్షణ ఇస్తారు. ముఖ్య నగరాలలో పాలిటెక్నికులు, గృహ అర్థశాస్త్ర పాఠశాలలో భాగాలుగా వృత్తి శిక్షణ కేంద్రాలను నెలకొల్పాలన్న ఆలోచన కూడా వున్నది.

మాధవరం పంచాయతీ రద్దు

హైదరాబాద్ అక్టోబరు 18

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం తాలూకాలోని మాధవరం గ్రామం పంచాయతీని 1961 అక్టోబరు 20 తేదీన రద్దుచేసి తిరిగి 1961 డిసెంబరు 1 వ తేదీ మండి పునరుద్ధరించడానికి స్థానిక పరిపాలన శాఖ డైరెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు.

వన్యమృగ సంరక్షణ సలహా సంఘం

హైదరాబాద్, అక్టోబరు 18

వన్య మృగ సంరక్షణ సంఘంలో ఉన్న ఎక్స్ అఫిషియో సభ్యుల సంఖ్యను 8నుండి 10కి పెంచాలనీ, మత్స్యశాఖ డైరెక్టరును జంతు పరిరక్షణశాల ఎక్స్ అఫిషియో డైరెక్టరుగానున్న అటవీశాఖ ముఖ్య సంరక్షణాధికారిని ఎక్స్ అఫిషియో సభ్యులుగా జేర్చుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది సంఘం అధికార సభ్యుడుగా ఉన్న పశుసంవర్ధక మత్స్యశాఖ డైరెక్టరు పదవిని ఎక్స్ అఫిషియో శాఖ డైరెక్టరుగా మార్చాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కానిస్టేబుల్‌కు గాయాలు

:(o):

దొంగసారా బట్టీపై పోలీసుల దాడి సమయంలో

ఖమ్మం, అక్టోబర్ 13

ఎర్రుపాలెం గ్రామంలో దొంగ సారా బట్టీపై పోలీసులు నిన్నదాడి చేశారు. ఆ సందర్భంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డికి, కానిస్టేబుల్ వీరాస్వామికి గాయాలు తగిలాయి. వారిని మధిర ఆసుపత్రిలో చేర్చారు.

మంత్రుల పర్యటనలు

మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎం. నర్సింగరావు అక్టోబరు 17 వ తేదీన ఉదయం 8 గంటలకు బెలుదేరి తోళ్లకొండపల్లి వెళ్తారు కల్వకుర్తి, జడ్చర్ల, మహబూబునగరం, నారాయణపేట, పాడ్ నగర్ ప్రాంతాల్లో పర్యటించి అక్టోబరు 22 వ తేదీన రాత్రి 1-00 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

* * *

విద్య, రవాణా శాఖల మంత్రి శ్రీ ఎస్ బి. పి. పట్టాభిరామారావు అక్టోబరు 14 వ తేదీన రాత్రి 8-15 గంటలకు బెలుదేరి విజయవాడ వెళ్లి అచ్చటినుంచి గుడివాడ వెళారు. అక్కడ లారీ పనివారల సంఘం వార్షిక వార్షికోత్సవంలో పాల్గొని 16 వ తేదీన ఉదయం 5-35 గంటలకు హైద్రాబాదుకు చేరుకుంటారు

ఆయన తిరిగి అక్టోబరు 18 వ తేదీన రాత్రి 8-15 గంటలకు బెలుదేరి విజయవాడ వెళ్తారు. తరువాత కపిలేశ్వరపురం, కాకినాడ ప్రాంతాలలో పర్యటించి 23 వ తేదీన మద్రాసుకు చేరుకొని. రవాణా సౌకర్యాల అభివృద్ధి మండలి సమావేశానికి హాజరయ్యే నిమిత్తం అదేరోజున అక్కడినుండి విమానంలో ఢిల్లీకి వెళ్తారు. అక్టోబరు 27 వ తేదీన ఉదయం 9-25 గంటలకు హైద్రాబాదుకు తిరిగివస్తారు.

గూడ్సు రైలు క్రిందపడి టికెట్ కలెక్టర్ దుర్మరణం

గుణదలవద్ద దుస్సంఘటన

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 13

కాకినాడ-విజ్రగుంట ప్యాసెంజర్‌లో టికెట్‌లు చెకింగ్ చేస్తున్న టికెట్ కలెక్టర్ డి. ఎస్ ప్రభాకర్‌రావు రైలు క్రింద పడి దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదం గుణదల వద్ద జరిగింది గుణదల స్టేషన్ వద్ద ప్యాసెంజర్ ఆగగానే శ్రీ ప్రభాకరరావు క్రిందకు దిగి అవతల వైపుకు వెడుతుండగా గూడ్సు రైలు కింద పడి పోయారు.

గొరిల్లా యుద్ధంలో ట్యునీషియా సైనికులకు శిక్షణ

అధ్యక్షుడు హబీబ్ బొర్గిబా వెలడి

ట్యూనిస్ అక్టోబర్ 18

ఫ్రెంచి సైన్యాలు తమ దేశాన్ని విడిచి వెళ్లకపోతే, బాగితో పోరాడేందుకు వలంటీరను గొరిల్లా యుద్ధంలో తర్ఫీదు చేశామని ట్యునీషియా అధ్యక్షుడు హబీబ్ బొర్గిబా అన్నారు

ట్యునీషియా జాతీయ శాసనసభలో ప్రసంగిస్తూ, గత జులైలో బిజెరా పోరాటంలో చేర్చుకోబడిన వలంటీర్లలో కొందరిని తగించామన్నారు.

ట్యునీషియా నుంచి ఫ్రెంచి సైనికులు శాంతి యుతంగా ఉపసంహరించుకోకపోతే గొరిల్లా యుద్ధం ద్వారా యీ పని సాధించడానికి వీలుగా వారందరికి గొరిల్లా యుద్ధంలో తర్ఫీదు ఇస్తామన్నారు.

సమితినుండి దక్షిణాఫ్రికా ఉపసంహరణ

స్వదేశంలో ఒత్తిడి అధికం కాగలదని శ్రీ ఎరిక్‌లో వెల్లడి

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 13

సమితిలో దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై చేయబడిన అభిశంసన తీర్మానంవల, సమితినుండి దక్షిణాఫ్రికా ఉపసంహరించుకోవాలనే ఒత్తిడి స్వదేశంలో అధికంకాగలదని దక్షిణాఫ్రికా విదేశాంగమంత్రి శ్రీ ఎరిక్‌లో నిన్న విలేకరులతో అన్నారు.

అయితే, తన ప్రభుత్వం యీ ఒత్తిడికి లొంగుతుందా లొంగదా అనేది వేరే విషయమన్నారు

దక్షిణాఫ్రికాలో అనేక సభలో, సమితినుండి దక్షిణాఫ్రికా ఇంకా ఎందుకు ఉపసంహరించుకో లేదని ప్రశ్నిస్తారని, వ్యయంగా తనంతట తానుగా దక్షిణాఫ్రికా ఉపసంహరించుకోదని తామసమాధానం ఇస్తామనీ ఆయన అన్నారు.

ప్రధాని డాక్టర్ హెన్రిక్ వెర్వోర్డ్‌కు సమితిలో జరిగిన చర్చల పూర్తి వివరాలు తెలియచేసినట్లు తన అభిప్రాయాన్ని వెర్వోర్డ్ పూర్తిగా బలపరుస్తూ తనకు సమాధానమిచ్చినట్లు కూడా ఆయన చెప్పారు.

రేడియోలో నమ్మినబంటు శబ్దచిత్రం

హైదరాబాద్, అక్టోబర్ 13

శంభూ ప్రొడక్షన్స్ వారి తెలుగు చిత్రం "నమ్మినబంటు" శబ్దచిత్రాన్ని ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం 1961 అక్టోబరు 15 వ తేదీ ఆదివారంనాడు మధ్యాహ్నం 3 గంటలకు ప్రసారం చేస్తుంది. హైదరాబాద్, విజయవాడ మీటర్లపై యీ కార్యక్రమాన్ని వినవచ్చును.

నవంబర్ ఆరంభంలో ప్రజాళికా వారోత్సవాలు

హైదరాబాద్, అక్టోబర్ 18

పంచవర్ష ప్రణాళికలకు ప్రచారం చేకూర్చి ప్రజలో వాటివట్ల ఆసక్తిని కలిగించే నిమిత్తం ప్రతి సంవత్సరం ప్రణాళికా వారోత్సవాలు జరుపుతున్నారు

ఈ సంవత్సరం కూడా 1961 నవంబర్ 1వ తేదీ లగాయతు డిసెంబర్ 7వ తేదీ వరకు యీ ఉత్సవాలు జరపటానికి నిశ్చయించారు. ఈ ఏడాది యీ ఉత్సవాలను దిగువ కార్యక్రమం ప్రకారం నిర్వహిస్తారు. హైద్రాబాదు నిజామాబాద్ మెదక్ వరంగల్ జిల్లాలలో 1961 నవంబరు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు, 2 వరంగల్, కరీంనగరం, ఆదిలాబాదు, ఖమ్మం నవంబరు 8నుండి 14 వరకు3 మహబూబ్‌నగరం, కర్నూలు, అనంతపురం, కడప నవంబరు 16 నుంచి 22వరకు4 చిత్తూరునెల్లూరు గుంటూరు కృష్ణా నవంబరు23 నుంచి29 వరకు5 పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం నవంబరు 30 నుంచి డిసెంబరు 7 వరకు.

సదక్షిణాఫ్రికాపై సమితిలో అభిశంసన

బ్రిటిష్‌మంత్రి విచారం

న్యూయార్కు, అక్టోబర్ 12

సమితిలో దక్షిణాఫ్రికాను అభిశంసించడంపట్ల బ్రిటిష్ సెక్రటరీ మంత్రి జోసఫ్‌గాడ్జర్ తమ విచారాన్ని వ్యక్తపరిచారు అది ఆ అభిశంసనకు హేతుబాకు తగినట్లుగా లేదన్నారు.

అస్సాం శాసన సభకు అభ్యర్థులు

గౌహతి, అక్టోబరు 13

అస్సాం శాసనసభకు నిలవదలచిన అభ్యర్థుల విషయమై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఒకజాబితాను తయారుచేసింది.

మొత్తం 105శాసనసభా స్థానాలలో 95 స్థానాలకు అభ్యర్థులను నిరయించారు. 12లోకసభ స్థానాలకు 11 మందిని నిర్ణయించారు.

ప్రస్తుతం 105గురు సభ్యులుగల శాసనసభలో 77మంది కాంగ్రెస్ సభ్యులు లోక్‌సభలోని 12స్థానాలలో కాంగ్రెస్‌కు చెందినవి.

మహన్‌సింగ్ అనేమంత్రి, మరో ఉపమంత్రి మినహా మిగిలిన మంత్రులనందరిని యీ జాబితాలో సిఫారసు చేశారు.

ఆహార కల్తీ నిరోధక చట్టం

కఠినంగా అమలు చేయాలని విరయం

త్రివేండ్రం, అక్టోబరు 13

ఆహారకల్తీ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సానిక స్వపరిపాలన కేంద్ర మండలి సప్తమ సమావేశం, కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి కర్మార్కర్ అధ్యక్షతన సమావేశమై నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ చట్టం ప్రకారం విరయించిన కనీస శిక్షను పెంచాలని కూడా వీరు నిర్ణయించారు.

పురపాలక సంఘ ప్రాంతాలలో మశూచి నివారణ విషయమై కూడా వీరు చర్చించారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 14

అమెరిస్తానీ రాజు జన్మదినోత్సవ సందర్భంగా ఆయనకు భారత రాష్ట్రపతి ఒక అభినందన సందేశం పంపారు.

భారత రైల్వేలకు 24 కోట్ల రుణం

ప్రపంచ బ్యాంకు మంజూరీ

న్యూఢిల్లీ, అక్టోబరు 14

భారత రైల్వేల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు 23 75 కోట్ల రూపాయల రుణాన్ని మంజూరుచేసినటు నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు.

వచ్చే సంవత్సరం భారత రైల్వేలు దిగుమతి చేసుకునే పరికరాలు, ఇతర సామానులకు ఈ రుణం వాడుకోబడుతుంది.

20 యేళ్లు గడువుకల ఈ రుణంపై 5 3/4 శాతం వడ్డీ విధిస్తారు ఈ వడ్డీలో నుంచి ఒక శాతం బ్యాంకు ప్రత్యేక రిజర్వ్ నిధికి కేటాయింపబడుతుంది.

ప్రపంచంలో కెల్లా పెద్దదైన రైల్వే వ్యవస్థలలో ఒకటైన భారత రైల్వేల విదేశమారక ద్రవ్యావసరాలను తీర్చటంలో ప్రపంచ బ్యాంకు ఇది వరకు కూడా రుణాలు ఇచ్చినది ఇంతకు ముందు భారత రైల్వేలకు ప్రపంచ బ్యాంకు మొత్తం 82 కోట్ల 90 లక్షల డాలర్ల రుణం ఇచ్చినది ఒకే సంస్థకు ఇంత పెద్ద మొత్తాన్ని ప్రపంచ బ్యాంకు రుణంగా ఇచ్చిన సందర్భం ఇదిక్కటే.

దేశంలో రైల్వే పరికరాల ఉత్పత్తి ఎంత శీఘ్రగతిని వృద్ధి చెందిన దంటే వచ్చే ఐదు సంవత్సరాలలో ఇందు నిమిత్తం అయ్యే ఖర్చు గత ఐదు సంవత్సరాలలో అయిన దానిలో సగంకూడా ఉండదు అయినప్పటికి వేటినుంచి 1966 వరకు భారత రైల్వేలకు సుమారు 40 కోట్ల డాలర్ల విదేశమారకం అవసరం అవుతుంది.

ప్రస్తుత రుణంలో 107 లక్షల డాలర్లు అమెరికాలోని ఐదు వ్యాపార బ్యాంకులు ఇస్తున్నవి. ప్రపంచ బ్యాంకు గ్యారంటీ లేకుండానే ఆ బ్యాంకులు ఈ మొత్తాన్ని ఇస్తున్నవి

కాంగోలో విదేశాల జోక్యం

:(o):

శ్రీ లూయీనూకిన్ ప్రకటన

ఐక్యరాజ్య సమితి, అక్టోబరు 13

కాంగో అంతరంగిక వ్యవహారాల్లో బ్రిటన్, పోర్చుగల్, రొడీషియా, న్యాసాలాండ్ బెల్జియంలు జోక్యం కలుగచేసుకోకుండా ఉంటే కాంగోలో శాంతి నెలకొనగలదని లియొపాల్డ్ విల్లే చెందిన శ్రీ లూయీనూకిన్ ప్రకటించారు.

ఈ దేశాలన్నీ కాంగోలో జోక్యం చేసుకొంటున్నాయి రష్యా, అమెరికాలు మౌనంగా ఉండటాన్ని ఆయన ఖండించారు.

హామర్షెల్డు మరణానికి బెల్జియం బాధ్యతగలదని ఆయన ఆరోపిస్తూండగా అధ్యక్షుడు జోక్యంచేసుకొని ఆయనను హెచ్చరించాడు.

శ్రీ నూకిన్ సమితి బడ్జెట్ సంఘంలో ప్రసంగించాడు.

ఎన్నికల ఒప్పందాలపై కాంగ్రెస్, పి.ఎస్.పి ల చర్చలలో ప్రతిష్టంభన

తిరువేంద్రం, అక్టోబర్ 12

వచ్చే ఎన్నికలలో పార్లమెంటు స్థానాలకు జరిగే పోటీలలో ఎన్నికల ఒప్పందాలను కుదుర్చుకునే అంశంపై కాంగ్రెస్ పార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీల మధ్య జరుగుతున్న చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడింది ప్రదేశ్ కాంగ్రెస్, రాష్ట్ర పి ఎస్ పి నాయకులమధ్య ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయనీ అనంతరం కాజాపరిణామాలేమీ లేవని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

దుకాణాల ఉద్యోగులకు దసరా పెలవు

హైదరాబాద్, అక్టోబర్ 13

1951 వ. సం. వు హైద్రాబాదు దుకాణములు వ్యాపార సంస్థల చట్టం అమల్లోనున్న ప్రాంతాలలోని దుకాణములు, వ్యాపార సంస్థలలో పని చేసే ఉద్యోగులకు యీవట నిబంధనలకింద దసరా మరుసటి రోజున అంటే 1961 అక్టోబరు 20 వ తేదీన జీతంతోసహా పెలవు ప్రకటించారు. కాబట్టి దుకాణములు, వ్యాపార సంస్థల యజమానులందరూ ఆతదీన తమవద్ద పనిచేసే ఉద్యోగులకు జీతం నష్టంలేకుండా పెలవు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడమైనది. అప్రకారం చేయనివారిపై చటరీత్యా చర్య తీసుకుంటారు.

సెప్టెంబర్‌లో 34 వేలమంది నాగార్జున సాగర్ సందర్శన

హైదరాబాదు అక్టోబర్ 13

గత సెప్టెంబరు నెలలో నాగార్జున సాగర్‌ను మొత్తం 34 697 మంది సందర్శించారు.

చైనా, బర్మా సరిహద్దు ఒడంబడికపై సంతకాలు

పెకింగ్, అక్టోబరు 14

చైనా, బర్మా సరిహద్దు సమస్య పరిష్కారం పైన దస్తావేజుకి సూచకంగా ఉభయదేశాల వాయకులు నేడిక్కడ ఒక అధికార పత్రంపై సంతకాలు చేశారు

బర్మా తరపున ఆ దేశ ప్రధాని ఉను చైనా తరపున ప్రధాని చౌఎన్-లై సంతకాలు చేశారు

ఈ సమయంలో విలేకరులు వేసిన ప్రశ్నలకు సూటిగా చైనా ప్రధాని ఈ సంతకాలతో ఈ ఉభయదేశాల మధ్య దీరకాలంగా అపరిష్కృతంగా ఉన్న సరిహద్దు సమస్య తుదిపారిగాము. సంపూర్ణంగాను పరిష్కారమైనదనిఅన్నారు అంతేకాక ఉభయ దేశాలమధ్య "శాంతియుత, స్నేహయుత సరిహద్దు" నెలకొన్నదని అన్నారు.

ఈ సమస్య "సంతృప్తికరంగాను శీఘ్రంగాను పరిష్కారమవటం" దేశాలమధ్య సంబంధాలలో ఒక ముఖ్యమైన సంఘటన అని ఆయన అన్నారు

సంతకాల సూత్రాలను ఆదరణలో పెట్టడంఒకరినొకరు అరం చేసుకొనటంపరస్పరంవిశ్వసించుకొనటంపలితంగా ఈ ఒప్పందం సాధ్యమైనదని ఆయన వ్యాఖ్యానించారు

ఉను తను ప్రసంగంలో ఈ ఒడంబడిక ఎలా కుదిరింది వివరిస్తూ ఓరిమి, పరస్పరతని అర చేసుకొందామన్న కోరిక అవసరమన్నారు

గగారిన్ ఆస్వస్థత

జనోవా(ఉత్తర ఇటలీ) అక్టోబర్ 14

ప్రథమ రష్యా రోదసీ యాత్రికుడు శ్రీ యూరిగగారిన్ గుర్తు తెలియని వాదితో బాధపడుతున్నాడనీఆయనకు చికిత్స చేస్తున్నారనీ ఇటలీలోని భారత దేశ రాయబారి శ్రీ పిమెన్ కొజరేవ్ నిన్న రాత్రి ప్రకటించాడు

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయ సమస్య

1 వ పేజి తరువాయి

అభ్యర్థుల పేర్లను విపర్యాసం చేయటంలో కొన్ని కనీస ప్రమాణాలను అందరికి ఒకే విధంగా వర్తింపజేయాలని పట్టుబడుతున్నట్టు తెలుస్తున్నది.

మంత్రి వర్గ పక్షీయులు నేడు తిరిగి మరిన్ని చర్చలు జరిపారు

హరిజన సంఘం అభ్యర్థన

ఇదిఇలా ఉండగా ఆంధ్రప్రదేశ్ హరిజన కాంగ్రెస్ సంఘం నేడు పాయంజాలం ఇక్కడ సమావేశం జరిపి రిజర్వ్ స్థానాలకు ఈ దిగువ అభ్యర్థులను విపర్యాసం చేయాలని ప్రదేశ్ ఎన్నికల సంఘాన్ని కోరుతూ తీర్మానం చేశారు

శ్రీయుతులు కె. పున్నయ్య, పి. గున్నయ్య, (శ్రీకాకుళం జిల్లా) జి. సూర్యనారాయణ చెన్నమూర్య నారాయణరావు (విశాఖజిల్లా) ఆర్ శామయ్య, బి సుబ్బారావు బి అప్పలస్వామి, పి లివడపలి (తూర్పుగోదావరి) టి వి. రాములు, ఎం. దాజేశ్వరరావు కె అదెయ్య (పశ్చిమ గోదావరి) వి. కూర్మయ్య, ఎస్ శ్రీనివాసరావు, (కృష్ణా). శ్రీమతి వి. నాగరత్నమ్మ (గుంటూరు) శ్రీయుతులు ఎ. కృష్ణయ్య, ఎం. మునిస్వామి ఎం వాసాదాసు (నెల్లూరు) పి సింగారయ్య. టి బాలకృష్ణయ్య, రత్నం (చిత్తూరు) పి వెంకట సుబ్బయ్య (కడప) డి వంజీవయ్య, ఎస్. కె లింగం (కర్నూలు) వంతప్పలేదా శ్రీమతి యశ్మణిదేవి (అనంతపురం)

వెనుకబడిన తరగతుల విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ అఖిల వెనుకబడిన తరగతుల సమాఖ్య ప్రదేశ్ ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికలో షెడ్యూల్ కులాలు, తెగలకు కేటాయించిన రిజర్వ్ స్థానాలు కాక మరో 60 స్థానాలు ముసిములకు 24 స్థానాలు క్రిస్టియన్లకు 10 స్థానాలు ఇవ్వమని కోరారు.

సిరియాకు తిరిగి సమితి సభ్యత్వం

మోంగిసిమ్ వివరణ

ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 13

ఐక్యరాజ్యసమితి సాధన కాలం నుంచీ సభ్యురాలుగావున్న సిరియాకు తిరిగి సభ్యత్వం ఇవ్వాలని సమితిలోని సభ్యులలో అధిక సంఖ్యాకులు వాంఛిస్తున్నారని సర్వ ప్రతినిధి సభ అధ్యక్షుడు శ్రీ ఎం మోంగిసిమ్ అన్నారు సర్వప్రతినిధి సభ మరోసారి సమావేశం అయే లోగా ఎటి అభ్యంతరాలు రాకపోతే సిరియాకు తిరిగి సభ్యత్వం ఇచ్చే ఏర్పాట్లను చేయమని పనివాలయాన్ని కోరతానని శ్రీ స్లిమ్ అన్నారు.

బ్రిటన్ గుర్తింపు

లండన్ అక్టోబర్ 13

సిరియా నూతన ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించిందని బ్రిటన్ విదేశాంగ కార్యాలయం నేడు అధికారికంగా వ్యక్తపరించింది.

తృతీయ ప్రణాళికకు గాల్‌బ్రైత్ ప్రశంసలు

ప్రజాస్వామిక దేశాలలో ఇంతవరకు తయారై అత్యుత్తమ పథకమని వివరణ

త్రివేండ్రం, అక్టోబరు 13

భారత తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రజాస్వామిక పాలింగ్‌లో సాధించిన ఒక మహాతర విజయమని అమెరికా రాయబారి జాన్ కెన్నెత్ గాల్‌బెత్ నేడు అన్నారు,

తృతీయ పంచవర్ష ప్రణాళిక ఇంతవరకు ఏ ప్రజాస్వామిక దేశం కూడా పేద వరదరకు రూపొందించుకొనలేదని ప్రణాళిక అనటంలో సందేహం లేదని విలేకరులగోష్ఠిలో ప్రశ్నకు సమాధానమిస్తూ గాల్‌బెత్ అన్నారు ఒక గైడ్‌గా లేదా బ్లూ ప్రింట్‌గా ఇది అతి తమ మైనదనీ నేను భావిస్తాను అయితే దీనిపై వ్యాఖ్యలను అయితే దీనిపై అనుకూలంగాను, వ్యతిరేకంగాను కూడా విమర్శ జేయవచ్చు. దీనిపైన వాళ్ళ అభిప్రాయం అనుకూలంగా ఉంది అంటే భారత ప్లానింగ్‌లో అంతా సక్రమంగానే సాగిపోతున్నదని ఇక్కడ ఎటువంటి లోటుపాట్లు లేవని అరంకాదు

పసిఫిక్‌లో రష్యా రాకెట్ ప్రయోగాలు

మాస్కో అక్టోబర్ 13

పసిఫిక్‌లో తాము జరిపిన అనేక అంచెలరాకెటు ఐదవ ప్రయోగం విజయవంతమైనదనీ ఈ అదివారంతో ముగియనున్న ఈ రాకెట్ ప్రయోగ వరంవరను అక్టోబర్ 30 దాకా పొడిగించామని సోవియట్ యూనియన్ నేడు ప్రకటించినది.

ఐక్యతా సాధనకు విశాల దృక్పథం

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి కృష్ణప్ప ఉద్బోధ

హైదరాబాదు, అక్టోబర్ 13

దేశ ఐక్యతను సాధించాలంటే విశాల దృక్పథం (వివిధ సంస్కృతులు, మతాలు, కులాలపట సహనభావం) అవసరమని కేంద్రవ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీఎమ్. వి. కృష్ణప్ప గతరాత్రి ఇక్కడ అన్నారు.

తన గౌరవార్థం నృపతుంగ హైస్కూలు పాలక వర్గంవారుచేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ కృష్ణప్ప పూర్వపు హైదరాబాద్ మైసూర్ రాష్ట్రాలలోనూ వాటి రాజధాని నగరాలలోనూ ఈ విశాల దృక్పథం కానవచ్చేదన్నారు ఆంధ్రప్రదేశ్ అవతరించిన అనంతరం కన్నడిగుల శ్రేయస్సు దెబ్బతింటున్న కొంతమంది భయాందోళనలు నిజం కావని తేలిపోయిందన్నారు. భాషాల సంఖ్యాక వరాల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ప్రశంసనియంగా వుందన్నారు.

కన్నడ, తెలుగు ఈ రెండుభాషలలోనూ విస్తారంగా సంస్కృత భాషా పదాలున్నాయన్నారు రెండు భాషలకు ఏకలిపి వున్నదన్నారు కన్నడం తెలుగు భాషలు మాటాడే ప్రజల మధ్య ఐక్యత వుండడం సహజమేనన్నారు

హైస్కూల్ కమిటీ అధ్యక్షుడూ పార్లమెంటు సభ్యుడూ అయిన డాక్టర్ జి ఎస్ మేలుక్కోటి శ్రీకృష్ణప్పకు స్వాగతంచెప్పారు

ఆముదం, వేరుసెనగ నూనె ఎగుమతికి రాష్ట్రప్రభుత్వ యోచన

హైదరాబాద్ అక్టోబరు 13

విదేశ మారకాన్ని సంపాదించటానికిగాను రాష్ట్రంనుంచి ఆముదం వేరుసెనగ నూనెను విదేశాలకు ఎగుమతి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాడు తీవ్రంగా యోచిస్తున్నదని అధికార ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

అయితే పంచదార మాదిరిగా ఈ వస్తువుల మార్కెట్ ధరలలో వచ్చే హెచ్చుతగ్గులను దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది గనుక వీటిని ఎగుమతి చేయటం అనేది కేంద్ర ప్రభుత్వం దృక్పథం పై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు

న్యూఢిల్లీ అక్టోబరు 14

మలగాసి జాతీయ దినోత్సవ సందర్భంగా మలగాసి రిపబ్లిక్ అధ్యక్షునకు భారత రాష్ట్రపతి ఒక అభినందన సందేశం పంపారు.

కృష్ణమీనన్‌కు క్రమేణా స్వస్థత

న్యూయార్కు అక్టోబరు 14

భారతదేశ రక్షణమంత్రి శ్రీకృష్ణ మీనన్ క్రమేణా కోలుకుంటున్నారనీ రేపు ఆసుపత్రినుంచి డిశ్చార్జి చేస్తారనీ ఆయన కార్యదర్శి ప్రకటించారు తలలో వున్న రక్తపు గడ్డను తొలగించే నిమిత్తం మాంటిఫెరో ఆస్పత్రిలో శ్రీ మీనన్‌కు శస్త్రచికిత్స చేశారు ఆసుపత్రినుంచి హోటల్‌కు వెళ్ళి శ్రీ మీనన్ ఈ వారం అంతా విశ్రాంతి తీసుకుంటున్నారు

పోలండ్ అధ్యక్షుని తాజ్‌మహల్ సందర్శనం

చిత్తరంజన్ అక్టోబర్ 13

పోలండ్ అధ్యక్షుడు శ్రీ జబాడ్జి అయన బృందం ఢిల్లీనుంచి విమానంలో నేడు ఇక్కడికివచ్చారు విమానాశ్రయంలో అయనకు అజాద్ మేయర్, కమిషనర్ తదితర ప్రముఖులు స్వాగతం ఇచ్చారు

అనంతరం వారు తాజ్‌మహల్‌ను సందర్శించారు తాజ్‌మహల్ పరిచారకులకు వంటిపెట్టమని అయనరు 200 ఇచ్చారు

నెహ్రూ హెచ్చరిక

(1 వ పేజి తరువాయి)

అనేక్షదాల వలనే భారతదేశం కెటికి బలహీన దేశంగానే వున్నది. ఈ బలహీనతల నుంచి ముక్తి పొందాలి మనిలింకాసాధనకూ ఐక్యతగా వుండకపోతే భారతీయులు అలవర్చుకోవాలి అవిధంగానే భారతీయులు బలవంతులు అవగలుతారు. హిందూమతం ఇస్లాం, క్రిస్టియన్ మతం ఇవన్నీ భారతదేశ మతాలే ఐక్యత వుంటేకే పంచవర్ష ప్రణాళికలను అమలు చేయగల్గుతాం పంచవర్ష ప్రణాళికలు అమలు కాకపోతే అభివృద్ధి హుళక్కి

హిందువులు, ముస్లింలు ఒకే గదలో ప్రవేశించిన పోదరులు. వారిమధ్య ద్వేషం ప్రజ్వరిల్లకూడదు ప్రేమానురాగాలు వర్ధిల్లాలి

భారతదేశం ప్రగతి పథగామియై తదితర అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా అభివృద్ధి చెందాలి. ఇందుకు కష్టించి శ్రమించాలి ప్రజలు శ్రమించకపోతే వ్యవసాయ ఉత్పత్తి పారిశ్రామిక ఉత్పత్తి అధికమవదు అధికోత్పత్తి లేకపోతే నిరసంపదలు ఎక్కడివి? ఒక దేశం యొక్క నిజమైన సంపద అదేశంలో ఉత్పత్తి అయిన పదార్థాలే.

"దేశంలో కొన్ని ప్రాంతాలలో భాషా విషయిక ఆందోళనలు, ఉద్యమాలు జరుగుతున్నాయి వదులు భాషలను రాజ్యాంగం గుర్తించింది ఈ భాషలను అభివృద్ధి చెందించాలి ప్రతివ్యక్తి కనీసం రెండు భాషలనైనా నేర్చుకోవాలని నా అభిలాష

అకస్మాత్ పరివర్తన! అసంభవం

భారత దేశం ఒక పెద్ద దేశం నిరుద్యోగం దారిద్ర్యం వ్యాధులు భారత దేశాన్ని పట్టపీడిస్తున్నవి నుంత్ర దండాన్నో లేకజవమాలనో ఉపయోగించి ఈ సమస్యలన్నిటినీ ఒక్క రోజులో పరిష్కరించగలం అని భావించడం తప్ప అది అసంభవం.

దేశం అంతటాగ్రామీణపరిశ్రమలను నెలకొల్పడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది పంచవర్ష ప్రణాళికల అమలు అనంతరం గ్రామీణ ప్రజల జీవన పరిస్థితులు మెరుగవుతాయి. వారి జీవన ప్రమాణం పెరుగుతుంది తృతీయ పంచవర్ష ప్రణాళికాంతానికి 50 నుంచి 70 వేల గ్రామాలకు విద్యుత్ సౌకర్యాలను కల్పిస్తాము. గ్రామీణ పరిశ్రమల నిర్వహణకు విద్యుచ్ఛక్తి అత్యవసరం. ప్రతిగ్రామంలోనూ ఒక సేవా సహకార

స్వంత నియోజక వర్గంలో నెహ్రూ

వరద ప్రాంతాలలో పర్యటన

అలహాబాద్ అక్టోబర్ 13

ప్రధాని నెహ్రూ నేటి ఉదయం తన నియోజక వర్గంలోని వరద ప్రాంతాలలో పర్యటించేందుకు ఇక్కడికి వచ్చారు

ఆయనతో పాటు శ్రీమతి విజయ లక్ష్మి పండిట్ కూడా వచ్చారు వారికి విమానాశ్రయంలో మునిసిపల్ స్వాగతమిచ్చారు నెహ్రూ రాక పూర్వం జోరున వర్షం కురిసి సుమారు పది అయినా ప్రజలు తండోప తండాలుగా విమానాశ్రయం వద్దకు చేరి నెహ్రూకు స్వాగతం చెప్పారు.

దొంగలు, క్రూరమృగాల బారినుంచి మిమ్ము మీరు రక్షించుకోండి పిక్నిక్‌లలోను, ప్రయాణాలలోను వాటికాలకు ఉపయోగపడుతుంది అరు ఆటోమాటిక్ షాట్లు తలిక భయంకరమైన నిప్పు రవ్వలు అన్ని అపాయాల నుంచి కాపాడుతాయి.

ధర : నెం. 777- రు 8/-,
నెం: 888- రు. 10/-
50 షాట్ల ఆటోమాటిక్ రివాల్వర్లు
నెం. 999. రు. 15/-
25షాట్లు ఉచితం. అదనంగా రు. 5/-కు 100 షాట్లు. లెదర్ కేసుకు రు. 6/- పోస్టేజి రు 2/-

JAPANESE AGENCY
Ashwani House. Cawasji Patel St. Bombay-1.



పోల్ ఏజంట్లు: దాదా అండ్ కో 86,నెనియప్పనాయక్ వీధి మ.దాను8

4వ సంయుక్తవారం!

కవిత చిత్ర వారి

వాగ్దానం

వాగేశ్వరరావు కృష్ణకుమారి,
రేలంగి గుమ్మడి,
చలం, సూర్యకాంతం,
పద్మనాభం, గిరిజ
రచన దర్శకత్వం సంగీతం
ఆచార్య ఆత్రేయ పెండ్యాల
పాలెస్ ** రజేశ్వర్
హైదరాబాద్ | సికిందరాబాద్
రాప్తా-వరంగల్
ఆటల సమయాలు
3-00, 6-30, 9-30
—శ్రీ ఫిల్మ్స్ రిలీజ్—

Printed by K. R. Pattabiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher K. R. Nandagopal L.M.E.E Editor: Gora Sastri.

సెంట్రల్ రైల్వే సర్వీసులో ఎలక్ట్రిక్ రైలింజను

భారత రైల్వేల చరిత్రలో 14అక్టోబరు 61 తేదీఅతి ముఖ్యమైన పరిణామ మటం భారతీయులు పర్యవేక్షణంగా తయారు చేసిన ఎలక్ట్రిక్ రైలింజను విడుదలకు భారత ప్రధాని నెహ్రూ చిత్తరంజన్ కర్మాగారం నుండి ప్రారంభోత్సవం చేస్తున్నారు.

ముఖ్యంగా సెంట్రల్ రైల్వే వారికి 14 అక్టోబరు అమిత ప్రాముఖ్యం గలది అనేక నూతనత్వాలను ప్రవేశ పెట్టడంలో సెంట్రల్ రైల్వే వారిది మొదటి నుండి అగ్రతాంబూలం ఇండియాలో మొట్టమొదటి రైల్వే టరాయిను 1853 వ సంవత్సరం ఏప్రిల్ 16 వ తేదీన బొంబాయి

డి. ఆర్. ఖన్నా
[జనరల్ మేనేజర్, సెంట్రల్ రైల్వే]

విక్టోరియా టెర్మినస్ స్టేషను నుండి 21 మైళ్ళ దూరంగల థానాకు ప్రయాణం చేసింది అలాగే బొంబాయి సబర్బన్ రైల్వే లైనును 1925 ఏప్రిల్‌లో ప్రారంభంగా విద్యుచ్ఛక్తి కరణ చేసిన ఖ్యాతి కూడా యీ రైల్వేదే అలాగే భారతీయులు తయారు చేసిన మొట్ట మొదటి ఎలక్ట్రిక్ రైలింజనును చిత్తరంజన్ కర్మాగారం నుంచి వెలువరించే ఖ్యాతి కూడా యీ రైల్వేదే ఆ ఇంజనును స్వీకరించి బొంబాయి ప్రాంతంలో వినియోగించే గౌరవం కూడా యీ రైల్వేకే దక్కుతున్నది

పూర్వం జి ఐ పి. రైల్వే అని ప్రస్తుతం సెంట్రల్ రైల్వేఅని పిలువబడుతున్న యీ రైల్వేవారే, రైలు మార్గాలను ఎలక్ట్రిక్ మార్గాలుగా మార్చటానికి మొదటగా 1918 లో పథకాలు తయారు చేశారు కాని మొదటి ప్రపంచయుద్ధం మూలంగా ఆ పథకం 1922 వరకూరూపందాల్చలేదు

తదుపరి, పథకాలు అమలుజరిగి 1925 లో సబర్బన్‌రైల్వే విద్యుచ్ఛక్తి కరణలో మొదటిదశ పూర్తిఅయింది అలాగే దశలవారిగా 1930 వాటికి బొంబాయి- ఇగత్‌పురి మధ్యా, బొంబాయి-పూనాలమధ్యా ఎలక్ట్రిక్ రైలు బళ్ళు ప్రవేశపెట్టబడ్డాయి

కడచిన రెండు దశాబ్దాలలోనూ బొంబాయినగరపు అభివృద్ధికి యీ సబర్బన్ ఎలక్ట్రిక్ రైలు సర్వీసులు చాలా తోడ్పడ్డాయి సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి దోహదంచేశాయి 1924-25 లో సబర్బన్‌రైళ్ళు చేరవేసిన సంఖ్య సుమారు 25 మిలియన్లు. 1938 39 లో ఆ సంఖ్య మందకొడిగా 38 మిలియన్లకు పెరిగింది అటు తరువాత రెండవ ప్రపంచయుద్ధం. దేశవిభజన కొందికీకులు పునరావాసం ఆర్థిక ప్రయాణాకీకలు, వీటన్నింటి ఫలితంగా - బొంబాయి సబర్బన్ రైల్వేలలో ప్రయాణీకుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది 1951 52 లో వాటిలో ప్రయాణీకుల సంఖ్య 147 మిలియను. 1956-57లో 174 మిలియను

ప్రస్తుతం ఆ సంఖ్య 221 మిలియను అనగా యుద్ధానికి పూర్వపు సంఖ్య కన్న దాదాపు 6 రెట్లు ఎక్కువ.

ఇందుకు ప్రయాణీకులను చేరవేయడానికి సెంట్రల్ రైల్వే చేసిన అభివృద్ధి ఏర్పాటు ఏమిటి? 1938 39 లో బొంబాయి సబర్బన్ రైల్వేలో 190 రైళ్ళు నడిపితే నేడు దీనికి 675 రైలు నడపబడుతున్నవి. ప్రయాణీకులకు అదనపు లౌకర్యాలు కల్పించబడ్డాయి

బొంబాయిలో మెయిన్ లైనులను విద్యుచ్ఛక్తీకరణ చేసింది ప్రత్యేకంగా సెంట్రల్ రైల్వేవారే బొంబాయి పూనా బొంబాయి - ఇగత్‌పురీ క్లోజ్ మార్గాలుగా మార్చడం 1929 నాటికి పూర్తయింది.

అయితే సబర్బన్ రైళ్లను ఎలక్ట్రిక్ రైళ్ళుగా మార్చడానికి మెయిన్ లైనును మార్చడానికి కారణాలు ఎన్నో బొంబాయి - పూనా, బొంబాయి ఇగత్‌పురీ రైలుమార్గాలు పశ్చిమకనుమల గుండా పోతాయి. అక్కడ వివరీతమైన ఎత్తుపల్లాలు గల "మాటేలు" లాంటి ఉన్నాయి ఆ మాటేల ఎత్తులను బట్టివైన గూడ్సు బళ్ళు ఎక్కడం కష్టంగా ఉండేది గూడ్సుబళ్లను రెండు భాగాలుగా విభజించి లాగించవలసి వచ్చేది బొంబాయి నుండి పూనా వేరేవరికి అరుగంటలువేటేది. ముఖ్యంగా "బోర్ మాటే" లాంటి దుర్గమమైన మాటే ఆ దే దూరాన్ని ఇప్పుడు "డెక్కన్ క్వీన్" రైలు బండి మూడు గంటలలో చేరుకొంటున్నది. బోర్‌మాటేలో అవిరి రేళను తీసి వేయడంవల్ల ఆ మాటు మార్గంలో మొత్తం 26 పొరంగాలున్నాయి. ప్రయాణం సువరం అవడమే కాక త్వరితంగానూ నిరపాయంగానూ జరుగుతుంది అలాగే-1200 టన్నుల గూడ్సు, బళ్లనుకూడా ఎలక్ట్రిక్ ఇంజన్లు అవలీలగా లాగివేస్తాయి

పెరిగిపోతున్న బొంబాయి మహా నగరం బొంబాయి పోర్టు ఎగుమతి దిగుమతుల పెరుగుదల, అనేక పరిశ్రమల అభివృద్ధి- వీటన్నిటి రీత్యా సెంట్రల్ రైల్వే బొంబాయి డివిజను మీదా బాలా బాధ్యత పడింది. దానికి అనుగుణంగా రైల్వే సర్వీసులను నిరంతరం అభివృద్ధి చేస్తున్నారు.

చిత్తరంజన్‌లో నేడు జరుగుతున్న ప్రారంభోత్సవం భారతీయుల ఎలక్ట్రిక్ రైలింజనుల ఉత్పత్తిలో ఒక ఉజ్వల మైలు. మొత్తం భారత జాతికి అందులో సెంట్రల్ రైల్వేకూ గర్వకారణం ఈ మొదట ఇంజను సెంట్రల్ రైల్వేకు కేటాయింపబడింది ఆ ఇంజనుకు 'లోకమాన్య' అని నామకరణం చేయడంలో కూడా ఉచితజత ఉంది మహారాష్ట్రకు చెందిన ఆ అత్యుత్తమ దేశభక్తుని స్మృతి చిహ్నంగా ఆ పేరు తగినదే ఇంజను కూడా మహారాష్ట్ర ప్రాంతానికే కేటాయించబడింది

భారత రైల్వే చరిత్రలో నేడు ఒక కొత్త అధ్యాయం తెరవబడింది.

జనాభా దామాషాపై ఉద్యోగాల కేటాయింపు

హిందీ మాతృభాష కానివారి భయాలను తొలగించేందుకు శ్రీ సి. బి. గుప్తా సూచన

ముస్సూరి, అక్టోబర్ 13

హిందీని జాతీయభాషగాచేస్తే హిందీ మాతృభాషగాని వారికి నష్టం సంభవిస్తుందేమోననే భయాన్ని తొలగించేందుకుగాను జనాభా దామాషాపై ఉద్యోగాలను కేటాయించాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా సూచించారు.

హిందీలో జరిగే పోటీ పరీక్షలలో హిందీ మాతృభాషగాని వారికి కొంత నష్టం సంభవిస్తుందేమో ననే సందేహాన్ని తొలగించేందుకు ఆయనపై సూచన చేశారు

జనాభా దామాషాపై ఉద్యోగాలు కేటాయిస్తే ప్రతి రాష్ట్రానికి రక్షణలు లభించి ప్రయోజనం కలుగుతుందన్నారు

హిందీపట్ల ఉన్న విముఖతను తొలగించడానికి ఇదొక మార్గంగా అయన పేర్కొన్నారు

అంగభాషగా మాట్లాడే మాత్రమే మాట్లాడగలరు అందువల్ల అది ప్రజలందరికీ అర్థంకాదు అంగభాషను జాతీయ భాషగా చేయాలంటే కొన్ని యుగాలు పడుతుంది హిందీ అలాకాక, దానికి రాష్ట్రీయమైన లిపి ఉన్నందున తేలికగా ప్రజలకు బోధపరచవచ్చునని శ్రీ గుప్తా అన్నారు

తన మాతృభాషను ప్రతి ఒక్కరు అభిమానిస్తూ హిందీని జాతీయభాషగా నిర్మించాలంటూ అంగాన్ని అమలులో ఉన్న భాషగా అభివృద్ధిచేయాలని శ్రీ గుప్తా ఉద్బోధించారు

త్వరిత గతిన బొగ్గు రవాణా

బాక్సుపద్ధతి వాగన్ల ప్రవేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18

గనులనుంచి బొగ్గును త్వరిత గతినవినియోగ ప్రాంతాలకురవాణా చేసే నిమిత్తం "బాక్సుపద్ధతి వాగన్లను ప్రవేశ పెట్టటాన్ని గురించి సింగరేణి బొగ్గుగనుల అధికారులు పరిశీలిస్తున్నారు ఈ సందర్భంలోనే సెంట్రల్ రైల్వే చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్‌లు కొత గూడెం వెళ్ళారు

బాక్సు పద్ధతి వాగన్లు నడవడానికి వీలుగా ప్రస్తుతంవున్న రైలు మార్గాలను, సైడింగ్‌లను పటిష్టం చేయవలసి వుంటుంది ఈ వాగన్ రాహకశక్తి 55 టన్నులు.

సింగరేణి బొగ్గుగనులలో బొగ్గు ఉత్పత్తి క్రమేణా అధికమవుతున్నదని తెలుస్తున్నది 1961 జులై నెలాఖరు వరకూ 15 16 718టన్నులు

కొలంబియాలో అత్యవసర పరిస్థితి

కొలంబియా, అక్టోబరు 18

కొలంబియాలో నిన్న కూడా అత్యవసర పరిస్థితి అమలులో వుంది మూడేళ్ళ క్రితం జరిగిన పోలీసు తిరుగుబాటు నాయకుడు లిఫ్టినెంట్ పెండాలిస్ బందిఖానా నుంచి తప్పించుకొని మొన్నపారిపోవడంలో కొలంబియాలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

అఖరు 4 రోజులు
శ్రీ ప్రొడక్షన్స్‌వారి

* శాంతి నివాసం *

(సర్టిఫికెట్ కాపీ)

వాగేశ్వరరావు రేలంగి రాజనులోవున కృష్ణకుమారి

అలంకార్-సికిందరాబాద్

ఆటల సమయాలు; 2-15. 6-00 9-30

—రాజశ్రీ రిలీజ్—

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండర్ నోటీసు నెం. 4/61

పాత కార్లు, లారీల అమ్మకము

సెకండ్ హేండ్ మోటారు బండ్లను కొనడానికి దిగువ సంతకం చేసిన వారిచే పిలువబడిన టెండర్లు 1961 నవంబరు 25 వ తేదీలోగా తీసుకోబడును టెండరర్లు డిపాజిట్‌గా రు. 100/- రొక్కం రూపంలో చెలించవలెను

కొత్తగూడెం కాలరీస్‌లోనున్న మామెయిన్ సోర్సులోగాని బెల్లంపల్లిలోనున్న తాండూరు కాలరీస్ వర్క్ సోర్సులోగాని ఈ మోటారు బండ్లను కార్యాలయం పనిచేసే సమయాలలో వచ్చి చూసుకోవచ్చును. టెండరర్లు పూరి వివరాలను చెలించి 10రోజులలోగా డెలివరీ తీసుకోవాలి. ఈ విధంగా చేయని పక్షంలో టెండరు డిపాజిట్‌గా చెల్లించే మొత్తాన్ని కోల్పోవలసివుంటుంది వారి టెండరు రద్దు చేయబడుతుంది

ఏ కారణం చూపకుండానే ఏ టెండరునైనా తోసివేయడానికి దిగువ సంతకం చేసినవారికి సర్వాధికారాలున్నవి:

మోటారు బండ్ల వివరాలు

కొత్తగూడెం కాలరీస్‌లో ఉన్నది.

(1) పోంటియాక్ కారు మోడలు- 1948. ఎ పి హెచ్ 213
(2) ఫోర్డు వి.8 కారు మోడలు 1946- ఎ పి హెచ్ 212
(3) శామర్‌లారీ 1949 మోడల్- ఎ పి. హెచ్-360

తాండూరు కాలరీస్, బెల్లంపల్లిలో ఉన్నవి.

(4) శామర్‌వాన్ 1942మోడలు. ఎ పి ఐ 228 (5) ఫోర్డ్‌సన్ సెడన్ కారు. 1946 మోడలు. ఎ పి ఐ 280 (6) విక్టర్ జీప్ 1952 మోడలు, ఎ పి ఐ 281, (7) శామర్ ఎపిడ్ కారు, 1955 మోడలు ఎ పి ఐ 219

జనరల్ మేనేజరు
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
కొత్తగూడెం పి ఓ (ఆంధ్రప్రదేశ్)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్- హైవేస్ డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

1. పి. డబ్లు. డి కార్యాలయందు రిజిస్టరియిన కంట్రాక్టర్ల వద్ద నుండియు, మరియు ప్రవేశమయిన వర్కుల నుండి సూపరింటెండింగు ఇంజనీర్ హెడ్‌క్వార్టర్స్ వర్కుల హైదరాబాదులో తి 4-11-1961 3-30 గం.లవరకు సీలు వేసిన టెండర్లు యీ క్రింది పనికి తీసుకొనబడును

పేవుమెంట్ హైవేస్ నెం 7 హైదరాబాదు కర్నూలు రోడ్డు 18/4 మైలు నుండి పద్దతి వర్షనుతమున్న కాజ్‌వేకు బదులు. హెలిపాడ్ బిల్డింగ్ కటుటకు (హైదరాబాదు జిల్లా)

2 టెండర్ ఫారం రోజున మ: 4-00 లకు తెరువబడును. టెండరుదార్లు వేయదలిచిన ఫారంటు కూడా పై సమయమునకు హాజరు కావచ్చును.

1 కంట్రాకు మొత్తము-	రూ 2 10,000
2 కంట్రాకు విలువ-	(lumpsum)
3 బయానా సొమ్ము మొత్తం-	రూ 5 250
4 అగ్రిమెంటు సమయమునందు చెల్లించవలసిన, సొమ్ము-దరావతు	రూ. 5 250
5 పని పూర్తిచేయవలసిన కాలము	సం:

3 తి. 25-10-1961 నుంచి 1-11-1961 వరకు టెండరు పారములు, ప్రాన్సుడ్ పనా ప్రెసిడెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసునుంచి రూ 20 - 40 చెల్లించి ఒక్కొక్క సెట్టు (సెట్టుకాపీలతోపాటు) ఆఫీసు పనివేళలు వేళలయందు పొందవచ్చును.

పి. ఇ. పుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

"Major Head" P. Deposits and advances P. 11 Advances not bearing interest "Minor Head" other deposits on account of Departmental and Judicial Deposits—Civil Deposits Revenue Deposits—Earnest Money deposits on behalf of the Executive Engineer P.W.D., Roads Division.

సం. పి. చందర్‌రావు,
సూపరింటెండింగు ఇంజనీరు హెడ్‌క్వార్టర్సు వర్కిల్
హైదరాబాదు (ద)

బాజారు సరళి

కొత్తూరు సీతయ్యగుప్త

ఫోన్: (4255)

శుక్రవారం. 13-10-1961

100 కిలోగ్రాముల తూకంలో

వన్నబియ్యం	66-50	78.00
ముతక బి:	55.00	57.00
అప్పుడప్పుడు	56.00	61.00
19 నెంబరు బి:	57.00	60.00
గాట్టు	50.00	52.00
24 నెం. బి:	67.00	68.00
యస్.టి.టి. బి:	66.00	67.00
కుసుమ బి:	60.00	61.00
టి 12	65.00	66.00
డి బి.	62 00	62.50
తెల్ల జొన్నలు	36.00	40.00
దపి జొన్నలు	31.00	35 25
పచ్చ జొ:	—	—
పసుపు	110.00	120.00
కందులు	43.00	44 00
ఎర్ర కందులు	84 50	86 00
పెసలు	86.00	89 45
మినుములు	52.25	54 50
లంకలు	—	—
పెసగలు	41.00	47.50
ఉలవలు	29 40	39 25
బెల్లం	22 50	85.00
మిర్చి	94 00	125.00
చింతపండు	75 00	105.00
ఉలిగడ్డ	30.00	40.00
గోధుమ	56 00	61.00
ఎర్ర గోధుమ	—	—
మక్క గోధుమ	—	—
కుసుమలు	42 00	45 60
నువ్వులు	96.00	107.00
ఇలాదిపల్లుకు కే:	50.00	60.00
" పాతది		—
" పెదది	115.00	118.00
ఆముదాలు	62.00	63.00
పత్తిగింజలు	29.00	35.00
మానె 10 కి.గ్రా	18.50	—
పెద కందిపప్పు	60.00	62.00
చిన్నకందిపప్పు	52.00	58.00
మినప పప్పు	75.00	76.00
పెసరపప్పు	54.00	55 50
పెసగ పప్పు	58.00	54.00
శనిశెనగపప్పు	58.00	56.00
లంకపప్పు కొత్తది	38.00	41.00
ధనియాలు కొ:	55.00	64 00
ఇలాదిబాయ	44.50	55 00

దిబ్బడ భూమయ్య నారాయణ

వెండి బంగారం నగలవర్తకులు

పిదంబర్ బజార్

(ఫోన్ : 5260)

తేజావు బంగారం	146-00
కిపాన్ మార్కు బిళ్ళ	146.25
వెండి వంద తులాలకు	287-50
" తు 1 కి	2-40
పవరను	95.00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి అక్టోబర్ 13

ఖలియన్:	
వెండి రడి	206-10
వాయిదా	206 80
బంగారం రడి	125 15
పవరన్	96.75
ప్రతి రడి (క్వింటల్ ధర)	
బంగాల్ దేశీ రు.	229-00 268-00
ధోలేరా	218-00 219.00
జరిలా	229-00 256-00
విజయాబ్రోన్	259-00 298-00
విదేశీ	
కార్నాక్	1625.00 1950-00
మాడాన్	185 00 185-00
మానెగింజలు (వాయిదా)	
ఆముదాలు (మా)	159 12
వేరు పెసగ (ఆ)	201.25
అవిశె (మా)	85 81
ప్రతి గింజలు (ఆ)	98 75
మానె గింజలు (రడి)	
వేరుపెసగ పెదవి	48.50
" (నిజాం)	45 00
కోరమాండల్	46.00
అవిశె (పెదవి)	89 25
(కొత్తవి)	45 25
(చిన్నవి)	87-50
ఆముదాలు (మద్రాసు)	82.50
(పెదవి)	81 87
వేరుశనగ మానె (రడి)	19 00
అవిపెమానె (రడి)	18 00
ఆముదం మొదటిపటు	14 80
రెండవ రకం	14.40
కొబ్బరిమానె	24.00
కర్పూరం (రడి)	21 25
లవంగాలు (,,)	365 00
మిరియాలు (,,)	206-00